

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 215 బుధవారం 05 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



## సరిహద్దులో చైనా శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్..

- భారత్ గట్టి వార్నింగ్
- సరిహద్దులో 250 చైనా తయారీ శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్
- జాతీయ ప్రయోజనాల కోసం ఏం చేయడానికైనా సిద్ధమని స్పష్టం చేసిన భారత్
- గతంలో 'ఆపరేషన్ సిందూర్'లో గట్టి బుద్ధి చెప్పామని గుర్తుచేసిన విదేశాంగ శాఖ



## సభ సజావుగా సాగేందుకు మోదీ, షా సభకు రావాలన్నదే తమ డిమాండ్

- ఆ సమస్యలపై సమాధానాలు దాటవేస్తూ మోదీ, షా పార్లమెంటును అవమానిస్తున్నారు
- వాస్తవాలు వెలుగులోకి రావాలంటే పార్లమెంటు ఉభయ సభల్లోనూ ఈ రెండు అంశాలపై చర్చ జరగాలని ఖర్గే డిమాండ్
- “ఇది కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి సంబంధించిన విషయం

# రెండు రాష్ట్రాలు అభివృద్ధి చేశా

- పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల
- 2024లో ఎవరూ ఊహించని విధంగా ఎన్డీఏ గెలిచింది
- భయంకర పరిస్థితులు, ఒక విప్లవం కారణంగా 57శాతం ఓట్లు వచ్చాయి
- రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందన్న సీఎం చంద్రబాబు
- ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహరణ



**అమరావతి**

రాష్ట్ర సమగ్ర సమాచారం ప్రజలకు తెలపడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్థికశాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు 2024 నాటి పరిస్థితులు, తాజా పరిస్థితులపై వాస్తవాలు ప్రజల ముందు పెట్టారు. ప్రజలకు ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమాచారం చెబుతున్నట్లు సీఎం వివరించారు. ఇదొక చారిత్రక అంశమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. ఎప్పటికప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులు ప్రజలకు తెలియజేయాలని అధికారులుకు సూచించారు. ప్రభుత్వం బాగా పని చేస్తుందనేందుకు భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం నిదర్శనమన్నారు. ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహరణ అని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు - మిగతా3లో



## దేశంలోనే తొలిసారి 'ఏఐ' ఇంటర్వ్యూలు

- నిరుద్యోగులకు వరం 'నైపుణ్యం' పోర్టల్
- నిరుద్యోగ యువత, విద్యార్థుల కోసం ప్రభుత్వ సరికొత్త అడుగు
- 'నైపుణ్యం' పోర్టల్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటర్వ్యూలు
- తొలి విడతలో 20 లక్షల మందికి అవకాశం

**అమరావతి**

రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం సరికొత్త విప్లవానికి నాంది పలికింది. ఉద్యోగ వేటలో ఉన్న యువత తమ వృత్తిపరమైన సామర్థ్యాలను, నైపుణ్యాలను పక్కాగా అంచనా వేసుకునేందుకు వీలుగా 'నైపుణ్యం' పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇందులో దేశంలోనే తొలిసారిగా 'ఏఐ ఇంటర్వ్యూ' (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విధానాన్ని ప్రవేశపెడుతోంది. దీని ద్వారా యువత తమ ప్రతిభను పరీక్షించుకోవడంతో పాటు, లోపాలను సరిదిద్దుకుని - మిగతా3లో

## ఆపరేషన్ త్రిశూల్

- 36 దేశాల నుంచి 274 మంది నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చిన కేంద్రం
- రూ. 17874 కోట్ల ఆస్తులు జప్తు!
- 2019 నుంచి 2026 వరకు డేటా విడుదల చేసిన హోం శాఖ
- రూ. 17,874 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్
- హత్యలు, అత్యాచారాలు పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడిన వారు కూడా ఉన్నారు




## ఆలస్యం చేస్తే చాలా కష్టం..

- జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్
- పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!
- ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు
- రెండేళ్లు దాటితే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం
- దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు
- గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం






## ఆ వాహనాలకు నో పెట్రోల్

- సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ఇన్సూరెన్స్ లేకుండా పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్లపై తిరగడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు
- అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్రానికి ఆదేశం

# 33 లక్షల మందికి దాహార్తి తీర్చేలా ప్రాజెక్టులు

- జలధార పనుల పురోగతిపై పవన్ సమీక్ష
- అమరజీవి జలధార ద్వారా గోదావరి జిల్లాల్లో తాగునీటి కష్టాలకు చెక్
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పనులు పరిశీలిస్తాన్నన్న పవన్
- నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ జల్‌జీవన్ పనుల వేగం పెంచాలి



**అమరావతి**

జల్ జీవన్ మిషన్ కింద అమరజీవి జలధార ప్రాజెక్టు ద్వారా గోదావరి జిల్లాల్లో తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పనుల పురోగతిపై మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్ సమీక్షించారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 33 లక్షల మందికి దాహార్తి తీర్చేలా ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. నిర్ణీత గడువులోపు ముఖ్యమైన నిర్మాణాలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ జల్‌జీవన్ పనుల వేగం పెంచాలని పవన్ సూచించారు. ఇన్‌టేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లతోపాటు పైప్‌లైన్ల నిర్మాణం వంటి కీలక పనుల పురోగతికి సంబంధించిన వివరాలు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వివరించారు. రూ.3,050 కోట్లతో చేపట్టిన పనులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సాగుతుండడం పట్ల పవన్ సంతృప్తి వ్యక్తం చేశారు. - మిగతా3లో

# రాష్ట్రంలో ఐదు చోట్ల సీఐఐ ప్రాంతీయ సదస్సులు

- నిర్వహణకు కమిటీల ఏర్పాటు
- నవంబర్ 12,13 తేదీల్లో విశాఖలో 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సదస్సు
- అక్టోబర్‌లో ఐదు చోట్ల ప్రాంతీయ సదస్సుల నిర్వహణకు కమిటీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం




**అమరావతి**

ఈ ఏడాది నవంబర్ 12,13 తేదీల్లో విశాఖలో 31వ సీఐఐ పార్టనర్?షిప్ సదస్సు జరగనుంది. దానికి ముందుగా అక్టోబర్?లో ఐదు చోట్ల ప్రాంతీయ సదస్సులను నిర్వహించనున్నారు. అక్టోబర్ 7న ఐఐఎం విశాఖలోనూ, 12న జేఎన్టీయూ కాకినాడలో, 16న అంబేద్కర్ ఆడిటోరియంలో, 23న జేఎన్టీయూ అనంతపురంలో, 26న శ్రీసిటీ క్రియా యూనివర్సిటీ తిరుపతిలో ఇవి జరగనున్నాయి. ఈ మేరకు పార్టనర్?షిప్ సదస్సు 2026 సన్నాహక ఏర్పాట్లను - మిగతా3లో

# దేశంలోనే తొలిసారి 'ఏఐ' ఇంటర్వ్యూలు

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగాలకు సులువుగా ఎంపికయ్యేలా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఈ బృహత్తర ప్రణాళికను రూపొందించింది. నైపుణ్యం పోర్టల్‌లో నిర్వహించే ఒక్కో ఏఐ ఇంటర్వ్యూకు గరిష్ఠంగా 10 నిమిషాల సమయం ఉంటుంది. అభ్యర్థులు చదివిన సబ్జెక్టులు, ఎంచుకున్న రంగాలపైనే ఇందులో ప్రశ్నలు అడుగుతారు. అభ్యర్థి ఇచ్చే సమాధానాలను బట్టి ఏఐ వ్యవహరిస్తుంది. ప్రశ్నలకు వేగంగా సమాధానాలు ఇస్తుంటే, ప్రశ్నల సంఖ్య కూడా పెరుగుతుంది. ఒకవేళ అభ్యర్థి తడబడినా, సమాధానాలు చెప్పడంలో జాప్యం చేసినా తక్కువ ప్రశ్నలతోనే ఆ ఇంటర్వ్యూ ముగిసిపోతుంది. అంతేకాకుండా, ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థి అసలైన వ్యక్తా? లేక నకిలీనో? అనేది కూడా ఏఐ సులువుగా పట్టేస్తుంది. అభ్యర్థి వాయిస్ ద్వారా ఈ విషయాన్ని పక్కాగా గుర్తిస్తుంది. ఒక్కో అభ్యర్థికి రెండు ఏఐ ఇంటర్వ్యూలు ఇచ్చేలా పోర్టల్‌లో సదుపాయం కల్పించారు.

### ప్లంబర్ నుంచి బీటెక్ వరకు అందరికీ

కేవలం ఉన్నత చదువులు చదివిన వారికే కాకుండా, వృత్తి నైపుణ్యాలు ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ ఏఐ ఇంటర్వ్యూలు ఉపయోగపడనున్నాయి. ప్లంబర్, మెకానిక్ వంటి వృత్తుల దగ్గరి నుంచి బీటెక్ పూర్తి చేసిన, చదువుతున్న వారి వరకు అందరికీ ఇది లాభదాయకం. ఇందుకోసం నైపుణ్యాభివృద్ధి సంస్థ 867 జాబ్ రోల్స్ (ఉద్యోగ విభాగాలు) ను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇంటర్వ్యూ పూర్తయిన వెంటనే అభ్యర్థుల లాగిన్‌కు ఒక సర్టిఫికెట్ కూడా వస్తుంది.

### లోపాలు తెలుసుకోవచ్చు

ఈ ఏఐ ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులు తమ బలాలు, బలహీనతలను సులభంగా అంచనా వేసుకోవచ్చు. ఇంటర్వ్యూ పూర్తయ్యాక వచ్చే రిపోర్టులో అభ్యర్థి ఏ విభాగంలో వెనుకబడ్డారు? ఏ అంశంలో మెరుగ్గా ఉన్నారో స్పష్టంగా తెలుస్తుంది. ఒకవేళ ఏవైనా విభాగాల్లో వెనుకబడి ఉంటే ఆందోళన చెందాల్సిన పనిలేదు. అభ్యర్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు నైపుణ్యాభివృద్ధి సంస్థ అదే వెబ్‌సైట్‌లో ఉచిత శిక్షణ పొందే అవకాశాన్ని కూడా కల్పిస్తోంది.



### ఇక 50 లక్షల టార్గెట్

ఈ ఏఐ ఇంటర్వ్యూలను నైపుణ్యాభివృద్ధి సంస్థ ఇప్పటికే ప్రయోగాత్మకంగా అమలు చేసి చూసింది. లక్ష ఏఐ ఇంటర్వ్యూలను నిర్వహించగా అద్భుతమైన స్పందన వచ్చింది. 81,874 మంది ఏఐ ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరిలో 20,359 మంది ఉద్యోగులు, 7,520 మంది విద్యార్థులు, 53,995 మంది నిరుద్యోగులు ఉన్నారు. ఈ ప్రయోగంలో సానుకూల ఫలితాలు రావడంతో దీని పరిధిని భారీగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి విడతలో 20 లక్షల ఏఐ ఇంటర్వ్యూల సదుపాయం కల్పించనున్నారు. ఆ తర్వాత రానున్న మూడేళ్ల కాలంలో 50 లక్షల ఏఐ ఇంటర్వ్యూలు నిర్వహించాలనేది ప్రభుత్వ లక్ష్యం.

### ఇక్కడే రెజ్యూమె తయారీ

నైపుణ్యం పోర్టల్ కేవలం ఇంటర్వ్యూలకే పరిమితం కాలేదు. ఇది ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి ఒక చక్కని వేదికగా మారనుంది. అభ్యర్థులు తమ విద్యార్హతల ఆధారంగా ఇక్కడే ప్రొఫెషనల్‌గా రెజ్యూమె తయారు చేసుకోవచ్చు. దాన్ని ప్రింట్ కూడా తీసుకోవచ్చు. అలా పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన రెజ్యూమెలు నేరుగా అందులో నమోదైన వివిధ కంపెనీలకు చేరుతాయి. అభ్యర్థుల అర్హతలు, ఇంటర్వ్యూల్లో వారు సాధించిన ప్రతిభను చూసి కంపెనీలు నేరుగా ఆన్‌లైన్‌లోనే ఆఫర్స్ ఇచ్చే సదుపాయం ఇందులో ఉంది. ఆయా కంపెనీల నుంచి వచ్చే ఉద్యోగ సమాచారం నేరుగా అభ్యర్థుల లాగిన్‌కు, వారి వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ రూపంలో వెళ్తుంది.

# వేమండలో '2 ఏళ్ల నమ్మకం  అభివృద్ధి, సంక్షేమం'

**గన్నవరం :** ఉంగుటూరు మండలం వేమండ గ్రామంలో సోమవారం నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం  అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. అంతకుముందు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారం భించారు. అనంతరం కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, గన్నవరం నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించడంతో రహదారులు దయనీయ స్థితికి చేరుకున్నాయని విమర్శించారు. గత ఐదేళ్లలో గుడివాడ - కలవపాముల, తరిగొప్పల - మానికొండ తదితర ప్రాంతాలకు వెళ్లే రహదారులు గుంతలమయంగా మారినా పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దెబ్బతిన్న రహదారులలో సుమారు 80 శాతం మేర అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వేమండ గ్రామంలో ఇప్పటికే ఆరు సీసీ రోడ్లు, పంచాయతీ కార్యాలయ మరమ్మతులు, వాటర్ ట్యాంక్ మరమ్మతులు, హెడ్ పంప్ ఏర్పాటు వంటి పనులు చేపట్టినట్లు చెప్పారు. ఆర్డీఎస్ఎస్ పథకం కింద రూ.37 లక్షల వ్యయంతో 250 విద్యుత్ స్తంభాల మార్పిడి, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, రూ.12 లక్షలతో వ్యవసాయ విద్యుత్ సేవల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. గ్రామంలో ఇప్పటివరకు సుమారు రూ.1.25 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని తెలిపారు. కలవపాముల రహదారి అభివృద్ధికి సుమారు రూ.1.70 కోట్లుఅవసరమవుతున్నాయని, ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో మిగిలిన సిమెంట్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల పనులకు కూడా ప్రాధాన్యమిస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజలు కోరిన ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉంగుటూరు మండల తహసీల్దార్ జలాది విమల కుమారి, ఎంపీడీవో ఈ సత్య కుమార్, మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్రబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, తోట నాగభూషణం, కాపుదాసి సునీల్, గన్నవరం ఏఎంసీ డైరెక్టర్ కొండేటి వెంకటేశ్వరరావు, తేలప్రోలు పిఏసిఎస్ చైర్ పర్సన్ ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, ఉయ్యూరు మురళి, బెజవాడ నాగేశ్వరరావు, రాజబోయిన శివాజీ, తుమ్మల జగదీష్, యర్రగుంట్ల వినోద్, చల్లగుల్ల సందీప్, కొసరాజు సాయిరాం, పసుపులేటి సుబ్బారావు, కానూళ్ల శ్రీను, పకీరు, పొన్నగంటి బాలకృష్ణ, వెనిగళ్ళ రాము, గంప భీమయ్య, యలమంచిలి దినేష్, మరీదు శ్రీను, శివరాం, తుమ్మల లత, పొట్లూరి భువనేశ్వరి జనసేన నాయకులు చిమట రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## 'పిల్ విలువైనది'

# మెగా డీఎస్సీపై సీబీఐ విచారణకు హైకోర్టు నిరాకరణ

మెగా డీఎస్సీ-2025 నియామకాలపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టులో విచారణ జరిగింది. డీఎస్సీ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఈ పిల్ దాఖలు చేశారు. అయితే, ఈ పిల్‌పై జోక్యం చేసుకునేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. పిల్ వేసిన ఉద్దేశంపై న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది.

### బాధితులు నేరుగా ఎందుకు రాలేదు?

మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా అమలు వల్ల పలువురు అభ్యర్థులు నష్టపోయారని, వారి తరపున తాను ఈ పిల్ వేశానని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పోర్ట్స్ కోటా వల్ల నిజంగానే నష్టపోయిన అభ్యర్థులు ఎవరైనా ఉంటే, వారు నేరుగా కోర్టును ఆశ్రయించాలి కదా అని అడిగింది. వారు స్వయంగా కోర్టుకు ఎందుకు హాజరుకావడం లేదని ప్రశ్నించింది.

### ఆ వాదనతో ఏకీభవించలేం

కోర్టు ప్రశ్నకు పిటిషనర్ తరపు న్యాయవాది సమాధానం ఇస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేరుగా కోర్టును ఆశ్రయించేందుకు బాధిత అభ్యర్థులు భయపడుతున్నారని చెప్పారు. అందుకే వారి తరపున ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్సీ ఈ పిల్ వేసినట్లు వివరించారు. ఈ వాదనను ధర్మాసనం తోసిపుచ్చింది. బాధితులు కోర్టుకు రావడానికి భయపడుతున్నారనే వాదనతో తాము ఏకీభవించలేమని స్పష్టం చేసింది.

### ఇప్పటికే 335 పిటిషన్లు

అభ్యర్థులు భయపడుతున్నారన్న వాదన సరికాదని చెప్పేందుకు న్యాయస్థానం ఓ ఉదాహరణ కూడా చెప్పింది. మెగా డీఎస్సీ నోటిఫికేషన్, నియామక ప్రక్రియలను సవాల్ చేస్తూ వివిధ కారణాలతో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 335కు పైగా పిటిషన్లు దాఖలయ్యాయని కోర్టు గుర్తు చేసింది. అలాంటప్పుడు స్పోర్ట్స్ కోటా బాధితులు కూడా నేరుగా వచ్చి తమకు అన్యాయం జరిగిందని ఎందుకు పిటిషన్ వేయలేదని ప్రశ్నించింది.




### రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు

ఈ సందర్భంగా ప్రజా ప్రయోజన వ్యాజ్యాల (పిల్) ఉద్దేశంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పిల్ అనేది విలువైనదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే దాన్ని వినియోగించాలని హితవు పలికింది. రాజకీయ ప్రయోజనాల కోసం పిల్?ను వినియోగించడానికి అనుమతిస్తే దాని అసలు ఉద్దేశమే దెబ్బతింటుందని కోర్టు వ్యాఖ్యానించింది. రాజకీయ ప్రయోజనాలతో కూడిన పిటిషన్లను ప్రోత్సహించలేమని పరోక్షంగా స్పష్టం చేసింది.

### వాదనలా? ఉపసంహరణా?

కోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో పిటిషనర్ తరపు న్యాయవాదికి ధర్మాసనం ఓ సూచన చేసింది. ఈ పిల్‌పై తదుపరి వాదనలు కొనసాగిస్తారా? లేక పిటిషన్‌ను ఉపసంహరించుకుంటారా? అనేది పిటిషనర్ అయిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నుంచి స్పష్టమైన ఇన్ స్ట్రక్షన్స్ తీసుకుని తమ ముందుకు రావాలని న్యాయవాదికి సూచించింది.

## రెండు రాష్ట్రాలు అభివృద్ధి చేశా

-మొదటిపేజీ తరువాయి

అనుసంధానానికి అంతర్జాతీయ గేట్‌వేగా తయారు చేశామన్నారు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో తెలుగు జాతి కోసం అభివృద్ధి చేశామని, రెండు రాష్ట్రాలు కూడా తానే అభివృద్ధి చేసినట్లు సీఎం పేర్కొన్నారు. 'సంపద పెరిగితే ఉపాధి పెరుగుతుంది. జీవన ప్రమాణాలు పెంచగలిగితేనే ప్రభుత్వానికి సంతృప్తి. సమాజంలో మార్పు తేవాలనే పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. దీనివల్ల 2.4 లక్షల కుటుంబాలకు సాయం అందుతోంది. ఆర్థిక అసమానతలు తగ్గించడమే ప్రథమ ప్రాధాన్యంగా పని చేస్తున్నాం. పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల. మార్గదర్శి-బంగారు కుటుంబం నినాదం తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. బీసీ, మైనారిటీలకు పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 97 శాతం మహిళా సంఘాలు బ్యాంకు రుణాలు వినియోగించుకుంటున్నాయి.'

పాలన బాగుంటే దాని ఫలితాలు ప్రజా జీవితంలో ప్రస్ఫుటం అవుతాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నామన్నారు. ఉమ్మడి ఏపీలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉండేదని, విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104, ఏపీలో తలసరి ఆదాయం రూ.93,903 అని వివరించారు. ఈ పరిస్థితుల నుంచి సీఏజీఆర్ 13.5 శాతం వృద్ధి స్థాయికి చేరామన్నారు. 2019-24 మధ్య జీఎస్‌డీపీ వృద్ధిరేటు 3.18 శాతం తగ్గిందని, వృద్ధిరేటు తగ్గడంతో రూ.6.94లక్షల కోట్ల నష్టం జరిగిందని సీఎం వివరించారు.

### పొదుపు చేశాం

వైఎస్సార్సీపీ పాలనలో నీతి ఆయోగ్ నివేదిక చూస్తే జరిగిన ఆర్థిక విధ్వంసం తేటతెల్లం అవుతోందని సీఎం అన్నారు. పెండింగ్ బిల్లులు రూ.48,616 కోట్లు ఉంటే దానిని రూ.29,259 కోట్లకు తగ్గించాగలిగామని సీఎం స్పష్టం చేశారు. 370లోన్లపై చర్చలు జరిపి 1100 కోట్లు ఆదా చెయ్యగలిగామని మెత్తంగా రూ. 8600 కోట్లు పొదుపు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో భయంకరమైన పరిస్థితులు ఉండేవని సీఎం అన్నారు. ఒక విప్లవం కారణంగా 57 శాతం ఓట్లు వచ్చాయని, 2024లో ఎవరూ ఊహించని విధంగా ఎన్డీఏ గెలిచిందని అన్నారు. గొడవలు పడితే సాధించేది ఏమీ ఉండదని, కష్టపడి పనిచేస్తే ఫలితం పది రెట్లు ఉంటుందన్నారు. 2019 వైఎస్సార్సీపీ పాలనలో సంస్థలు రాలేదని వారి హయాంలో బ్రాండ్ ఆంధ్రా దెబ్బతిందని ధ్వజమెత్తారు. మూడు రాజధానులు అంటే షాక్‌కు గురయ్యామని ఎద్దేవా చేశారు.

## 33 లక్షల మందికి దాహార్తి తీర్చేలా ప్రాజెక్టులు

-మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రూ.1,650 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాన్ని 10 నియోజకవర్గాల పరిధిలో సుమారు 20 లక్షల మందికి తాగునీరు అందించనున్నారు. రెండు ఇంటేక్ వెల్స్, యాక్సెస్ బ్రిడ్జిల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన 182 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణం పూర్తయిందన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో రూ.1,400 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు ద్వారా సుమారు 13.50 లక్షల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీనికి సంబంధించి ఇంటేక్ వెల్, యాక్సెస్ బ్రిడ్జి, 155 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి శుద్ధి ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు.

పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో అమరజీవి జలధారకు శ్రీకారం చుట్టామన్నారు. పనులన్నీ నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా సంబంధిత శాఖలతో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. పైప్?లైన్ల నిర్మాణానికి సంబంధించి ఇతర శాఖల అనుమతులు పెండింగ్?లో ఉంటే ఆ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆర్అండ్‌బీ, జాతీయ రహదారి అథారిటీ, పంచాయతీరాజ్ శాఖలు, అవసరం ఉన్న చోట అటవీశాఖలతో సమన్వయం చేసుకుంటూ, పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న తీర ప్రాంత గ్రామాల్లో పనుల వేగం పెంచాలని, అదే సమయంలో నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని పవన్ వెల్లడించారు. నాణ్యతాపరమైన తనిఖీలు స్వయంగా నిర్వహిస్తామని తెలిపారు.

## రాష్ట్రంలో ఐదు చోట్ల సీఐఐ ప్రాంతీయ సదస్సులు

-మొదటిపేజీ తరువాయి

పర్యవేక్షించి, పురోగతి సమీక్షించేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్? అధ్యక్షతన, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేశ్?, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎంఎస్ఎంఈ, ఎన్నారై శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సభ్యులుగా ఉన్నారు. ప్రోటోకాల్ రిసెప్షన్ వంటి వాటిని పర్యవేక్షణకు అధికార్లతో కమిటీ ఏర్పాటైంది. జీఏడీ (పోల్) ప్రిన్సిపల్ సెక్రటరీ ఛైర్మన్‌గా, కేంద్ర విదేశీ వ్యవహార సంయుక్త కార్యదర్శి, ఏపీఐఐసీ వీసీఎండీ, ఈడీబీ సీఈఓ, పరిశ్రమల డైరెక్టర్, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్, టూరిజం వీసీఎండీ, వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్, చీఫ్ కమిషనర్ కస్టమ్స్, సీఐఐ ప్రతినిధులు ఇద్దరు సభ్యులుగా ఉన్నారు. దీనికి కన్వీనర్?గా విశాఖ జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు.

సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ కమిటీ, సిటీ బ్యూటిఫికేషన్ కమిటీ, కల్చరల్ కమిటీ, మీడియా పబ్లిసిటీ కమిటీ, ఆర్గనైజింగ్ కమిటీలు ఆయా శాఖాధిపతులు, కార్యదర్శులు అధ్యక్షతన పనిచేయనున్నాయి. ఈ మేరకు ప్రాంతీయ సదస్సుల నిర్వహణకు కమిటీలు ఏర్పాటు చేస్తూ పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## షెల్ కంపెనీలను సృష్టించడంలో ఈశ్వర్ కీలక పాత్ర

**సిట్ రిమాండ్ రిపోర్ట్‌లో కీలకాంశాలు**

**మద్యం కేసు నిందితుడు ఈశ్వర్‌ను విజయవాడ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టిన సిట్**

**నిందితుడికి ఈ నెల 18 వరకు రిమాండ్**

**గుంటూరు జిల్లా జైలుకు తరలించాలని కోర్టు ఆదేశం**

రాష్ట్రంలో 2019 నుంచి 2024 మధ్య కాలంలో జరిగిన భారీ మద్యం కుంభకోణం డొంక కదులుతోంది. ప్రభుత్వ ఆదాయానికి వేల కోట్ల రూపాయల గండికొడుతూ సాగిన సిండికేట్ కుట్రను సిట్ అధికారులు బయటపెట్టారు. ఈ కేసులో తొమ్మిదో నిందితుడిగా ఉన్న ఈశ్వర్ కిరణ్?కుమార్ రెడ్డిని సోమవారం నాడు శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అతడిని ఇవాళ విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఈ నెల 18 వరకు రిమాండ్? విధించింది. ఈ సందర్భంగా నిందితుడి? రిమాండ్ రిపోర్ట్?లో సిట్ కీలక అంశాలను ప్రస్తావించింది. 2014-2019 మధ్యకాలంలో మద్యం ఆర్డర్ల కోసం అత్యంత పారదర్శకంగా అమలైన కంప్యూటర్ ఆధారిత 'ఆర్డర్ ఫర్ సప్లై' విధానాన్ని గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రద్దు చేసిందని సిట్ తెలిపింది. దానికి బదులుగా పాత మాన్యువల్ విధానాన్ని తెరపైకి తెచ్చి భారీ కుట్రకు తెరలేపారని పేర్కొంది. దీని ద్వారా ఏళ్ల తరబడి ప్రజలకు అలవాటైన, ప్రముఖ బ్రాండ్లను మార్కెట్ నుంచి మాయం చేశారని వివరించింది. కేవలం తమకు నచ్చిన, సిండికేట్‌కు అనుకూలమైన బ్రాండ్లకే ఆర్డర్లు ఇప్పించుకుని వేల కోట్లు కొల్లగొట్టారంటూ ఆధారాలను సమర్పించింది. వివిధ మద్యం డిస్టిలరీలు, కంపెనీల నుంచి నిందితులు దాదాపు రూ.3500 కోట్ల మేర ముడుపులు వసూలు చేసినట్లు తమ దర్యాప్తులో తేలిందని సిట్ వెల్లడించింది. నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేసిన ఈ వేల కోట్లను ఎన్నికల నిధులుగా దారి మళ్లించినట్లు చెప్పింది. తమ వ్యక్తిగత విలాసాలకు వాడుకోవడమే కాకుండా నల్లధనాన్ని వైట్ చేసుకునేందుకు షెల్ కంపెనీల స్థాపనకు మళ్లించినట్లు రిమాండ్ రిపోర్ట్?లో స్పష్టం చేసింది. ఈ భారీ స్కామ్‌లో సిండికేట్‌కు ఏ-9 ఈశ్వర్ కిరణ్?కుమార్ రెడ్డి ఆర్థిక వ్యూహకర్తగా, వెన్నెముకగా వ్యవహరించారని వివరించింది. కిక్ బ్యాక్‌ల సేకరణ, హవాలా మార్గాల ద్వారా నిధుల మళ్లింపు, నల్లధనాన్ని చట్టబద్ధం చేసేందుకు షెల్ కంపెనీలను సృష్టించడంలో ఇతడి పాత్ర అత్యంత కీలకమని వెల్లడించింది. మద్యం కిక్ బ్యాక్‌ల ద్వారా అక్రమంగా సంపాదించిన సొమ్మును దారి మళ్లించేందుకు నిందితులు పకడ్బందీ వ్యూహం రచించారని పేర్కొంది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగం, సినిమా నిర్మాణ రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టారని తెలిపింది. ముఖ్యంగా దుబాయ్‌లో నిందితుడు ఈశ్వర్ భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టినట్లు సిట్‌కు పక్కా ఆధారాలు లభించాయి.

# చీడపీడల నివారణతోనే అధిక దిగుబడులు

**-పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు కీలక సూచనలు**

**-ఎల్‌నినో నేపథ్యంలో సాగులో జాగ్రత్తలు**

**-వేరుశనగ పొలాల్లో అధికారుల పర్యటన**




వేముల కదిలించే వార్త ఆగస్టు 4 : రైతులకు క్షేత్రస్థాయిలో సాంకేతిక సలహాలు అందించేందుకు నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వేముల మండలం లోని వెల్లుల గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారులు వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. పంట ప్రస్తుత పరిస్థితి, చీడపీడల ప్రభావం, నీటి యాజమాన్య విధానాలను పరిశీలిస్తూ రైతులకు శాస్త్రీయ సూచనలు అందించారు.మండల వ్యవసాయ అధికారి జి.పి ఓబులేసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వేరుశనగ పంటలో చీడపీడలను ప్రారంభ దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు నిర్వహణలో మార్పులు చేసుకోవాలని, పంట ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు.శాస్త్రవేత్తలు సూచించిన మోతాదులోనే ఎరువులు వినియోగించాలని, అధిక ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గడంతో పాటు సాగు వ్యయం పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని స్వల్పకాలిక పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు సూచించారు.పంటల్లో సమస్యలు తలెత్తిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను లేదా రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది లక్ష్మీప్రసన్న,కిషోర్ నాయక్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.


# నవధాన్యాల సాగు పంట కోత ప్రయోగంలి



లింగాల కదిలించే వార్త ఆగస్టు 4లింగాల మండలం మురారి చింతల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి డి ఎమ్ ఎమ్ టి యామినిలత 50 రోజుల క్రిందట మహిళ రైతు రామరోసమ్మ పొలంలో నవధాన్యాల సాగు సీడ్ పెలటై జేషన్ చేసి విత్తించడం జరిగింది. వర్షపాతం తక్కువ అయినా కానీ మొలకలు వచ్చి పంట ఏపుగా పెరిగి భూమిని పచ్చగా ఉంచిఈ నవధాన్యాల వేర్ల ద్వారా భూమికి కావలసిన పోషకాలను నత్రజనిని స్థిరీకరించడం జరిగింది .అదేవిధంగా భూమికి కావాల్సిన ఆర్గానిక్ కార్బన్ అందడం సూక్ష్మజీవుల అభివృద్ధి చెందడం భూమి మెత్తగా తయారై పోషకాలతో కలిగి ఉండడం రైతుకు ఎంతో సంతోషం కలిగించింది. అదేవిధంగా పంట పోత ప్రయోగం చేయగా 5 లి 5 మీటర్ల కొలతలు , 77.500 కేజీలు రావడం జరిగింది. 12555 కేజీలు ఎకరాకు బయోమాస్ వస్తుందని అంచనా వేయడం జరిగింది. ఇది ఈ ఎల్ ని నో ప్రభావం వల్ల వర్షాలు లేక పశువులకు మేత లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ఈ పద్ధతి ఎంతో మంచిది అని రైతులు అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ యామిని లత, యూనిట్ ఇంచార్జ్ జయ నాయక్,ఐ సి ఆర్ పి జయలక్ష్మి శోభ రైతులు రామరోసమ్మా,నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



పులివెందుల రురల్ కదిలించే వార్త ఆగస్టు 4

రోడ్డు ప్రమాదంలో బైక్ పై వస్తున్న వ్యక్తి ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాలకు వెళితేలింగాల మండలం అంబక పల్లె గ్రామానికి చెందిన లింగాల మండలం మాజీ మండలాధ్యక్షుడు వెంకట శివ తమ్ముడైనటువంటి మందు గుండు కమలాకర్ 55) ముదిగుబ్బలో స్థానిక దొరిగల్లు రోడ్డులో నర్సరీల వద్ద మంగళవారం ఉదయం 6:30 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు.కమలాకర్ మంగళవారం ఉదయం దొరిగల్లు రోడ్డులో ఉన్న తన తోట వద్ద నుంచి తన బైక్ పై ముదిగుబ్బ వైపు వస్తుండగా మార్గమధ్యంలోఎదురుగా వస్తున్న పులివెందుల ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. పోస్టుమార్టం నిమిత్తం కదిరి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కమలాపురం, ముద్దనూరులో 'తిరుమల ఎక్స్‌ప్రెస్' హాల్టింగ్

**- ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన రైల్వే శాఖ**

పులివెందుల రూరల్ కదిలించే వార్త ఆగస్టు 4

కమలాపురం,ముద్దనూరు రైల్వే స్టేషన్లలో తిరుమల ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 18521/18522) నిలుపుదల (హాల్టింగ్) ఏర్పాటు ప్రతిపాదనలు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా తెలిపారు.ఈ మేరకు కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్.అవినాష్ రెడ్డి కి ఆయన అధికారికంగా లేఖ రాశారు.

**ప్రాంతీయ ప్రయాణికులు,**

భక్తుల సౌకర్యార్థం కమలాపురం,ముద్దనూరు

స్టేషన్లలో తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు స్టాపేజ్ కల్పించాలని ఎంపీ అవినాష్ రెడ్డి గతంలో రైల్వే శాఖను కోరారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎంపీ ఇచ్చిన ఈ విజ్ఞప్తిపై డివిజన్ స్థాయిలో సానుకూలంగా స్పందించినట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు.?హెడ్‌క్వార్టర్స్‌కు ప్రతిపాదనలు ?డివిజన్ స్థాయిలో ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపి,తదుపరి తుది నిర్ణయం కోసం రైల్వే హెడ్‌క్వార్టర్స్‌కు పంపించినట్లు డీఆర్ఎమ్ వెల్లడించారు.రైల్వే బోర్డు నిబంధనలు,సాంకేతిక అంశాలకు అనుగుణంగా రాబోయే ప్రణాళికల్లో దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటామని రైల్వే యంత్రాంగం స్పష్టం చేసింది.?ఈ స్టేషన్లలో తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు హాల్టింగ్ లభిస్తే స్థానిక ప్రయాణికులకు, ముఖ్యంగా తిరుమల వెళ్లే భక్తులకు తీవ్ర ఊరట లభించనుంది.

# దోమతెర వాడకం -- కుటుంబ ఆరోగ్యానికి రక్షణ కవచం!

**- సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలి:**




తొండూరు కదిలించే వార్త ఆగస్టు 4

తొండూరు మండలం సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడు నిర్వహించిన 'ఆశా డే' సమావేశానికి జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాజా మొహిద్దీన్ ఆకస్మికంగా హాజరయ్యారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ముంతాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ... "ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దోమతెరలను ఉపయోగించాలి. దోమతెర వాడకం కుటుంబ ఆరోగ్యానికి రక్షణ కవచం లాంటిది అని, ఆరోగ్య కార్యకర్తలు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలపై ప్రజల్లో చైతన్యం తెస్తూనే, వ్యాధుల నివారణపై పూర్తి నిఘా ఉంచాలి" అని డాక్టర్ ఖాజా మొహిద్దీన్ ఆదేశించారు. అనంతరం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ... "వర్షాల వల్ల దోమలు వృద్ధి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కావున ప్రతి ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్త గ్రామాల పర్యటనలో తప్పనిసరిగా ఫీవర్ సర్వే (జ్వరాల నమోదు), లార్వా సర్వే నిర్వహించాలి. దోమలు ఉత్పత్తి కాకుండా చూడటంతో పాటు, పుట్టిన దోమ కుట్టకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు వివరించాలి అని, పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి మూలమని విస్తృత అవగాహన కల్పించాలి" అని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం, పీ.హెచ్.ఎన్ శ్రీమతి రాధారుక్మిణి, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠంలో శాకంబరీ దేవిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**- అమ్మవారిని దర్శించుకున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు**







బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 4

స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు శాకంబరీ దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అమ్మవారిని శాకంబరీ దేవిగా నయన మనోహరంగా అలంకరించారు. ఈ పూజా మహోత్సవంలో వైఎస్ఆర్‌సీపీ మైదుకూరు నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎత్తపు సుబ్బారెడ్డి, చెన్నకేశవరెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ఈ విశేష అలంకారాన్ని సమర్పించినట్లు తెలిపారు. అమ్మవారి దివ్య రూపాన్ని తిలకించేందుకు స్థానిక భక్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మవారిశాల అధ్యక్షుడు అయ్యపు సురేష్, సుంకు సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రిపురంలో నూతన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన బీటెక్ రవి





సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 4 సింహాద్రిపురం హరిజనవాడలోని బి ఎస్ ఎన్ ఎల్ టవర్ సమీపంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ బీటెక్ రవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులు, అంగన్వాడీ సిబ్బంది బీటెక్ రవి కి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు.లి అనంతరం మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, నాణ్యమైన ప్రాథమిక విద్యకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో కీలకమని అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలు, చిన్నారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం నూతన భవనంలోని సౌకర్యాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# డీఎస్సీపై వైఎస్సార్సీపీ ఆరోపణలు అవాస్తవం

**-చర్చకు మేం సిద్ధం**

**-వైఎస్సార్సీపీకి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి,బీటెక్ రవి సవాల్**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 4 డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తోతున్న ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవాలని రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టీడీపీ పులివెందుల ఇంఛార్జ్ బీటెక్ రవి స్పష్టం చేశారు.డీఎస్సీ నిర్వహణలో ఎలాంటి అక్రమాలు జరగలేదని,ఒకవేళ అక్రమాలు జరిగాయని నిరూపిస్తే ఎక్కడైనా చర్చకు తాము సిద్ధమని బహిరంగ సవాల్ విసిరారు.వేంపల్లి లో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మీడియాతో మాట్లాడుతూ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వైఎస్సార్సీపీ నేతలు డీఎస్సీపై మోకాలికి,బోడి గుండుకు లంకె వేస్తూ అవాస్తవ ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చామని తెలిపారు.మంత్రి నారా లోకేష్ ప్రతిష్టతో పాటు రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేందుకు వైసీపీ కుట్ర పన్నుతోందని విమర్శించారు.వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని,కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16,000 ఉద్యోగాలను భర్తీ చేసిందని గుర్తుచేశారు.ఈ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించాలన్నారు. ప్రస్తుత సాంకేతిక సమాజంలో ఏ చిన్న తప్పు జరిగినా కొద్ది గంటల్లోనే బయటపడుతుందని అలాంటప్పుడు డీఎస్సీలో అక్రమాలు జరిగాయనడం హాస్యాస్పదం అని రాబోయే రోజుల్లో ప్రభుత్వం విడుదల చేయబోయే భారీ జాబ్ క్యాలెండర్‌ను అడ్డుకోవాలన దురుద్దేశంతోనే వైసీపీ ఈ డ్రామాల్నడుతోంది భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు.డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన 16,000 మంది ఉపాధ్యాయులను తొలగించాలని కోరుతూ వైఎస జగన్ మోహన్ రెడ్డి హైకోర్టులో పిల్ వేయడం దారుణమని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.16,000 కుటుంబాలను రోడ్డున పడేసి జగన్ వికృత ఆనందం పొందుతున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు.?ఈ విలేకరుల సమావేశంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కూటమి ప్రభుత్వ నిర్ణయాలకు మద్దతు తెలిపారు.

# ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లిలో 'పొలం పిలుస్తోంది'

**- రైతులకు మేలైన సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన**

**-- ఆగస్టు 15లోగా పంట బీమా నమోదు చేసుకోవాలని సూచన**




వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 4 :

వేంపల్లె మండల పరిధిలోని ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లి గ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌ను పురస్కరించుకుని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఇ. బాల గంగాధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతులతో క్షేత్రస్థాయిలో ముఖాముఖి సమావేశమై పంటల పరిస్థితి, వరి సాగులో ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఏవో బాల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు నీటిని పొదుపుగా వినియోగిస్తూ ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వరి సాగు చేసే రైతులు ఎకరాకు తప్పనిసరిగా 20 కిలోల జింక్ సల్ఫేట్ వినియోగించడంతో పాటు శాస్త్రీయ సస్యరక్షణ చర్యలు పాటించాలని తెలిపారు.రైతులు వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాల నుంచి రక్షణ పొందేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ఈ నెల 15వ తేదీలోగా పంట బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాల కోసం రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య (ఫార్మర్ రిజిస్ట్రేషన్) తప్పనిసరి అని, పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్‌తో రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని కోరారు.ప్రతి రైతు తమ పంటను ఈ-పంటలో నమోదు చేయించుకోవాలని, నమోదు చేసుకున్న రైతులకే సున్నా వడ్డీ రుణాలు, పంట బీమా, నష్టపరిహారం, కనీస మద్దతు ధర, ప్రభుత్వ కొనుగోలు వంటి ప్రయోజనాలు అందుతాయని వివరించారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల అర్హతలు, అనర్హతలపై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం అధికారులు పంట పొలాలను సందర్శించి ప్రకృతి వ్యవసాయ విధానాలు, రసాయన రహిత సాగు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లి గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 50% రాయితీతో కందులు, రాగుల పంపిణీ

## - మండల వ్యవసాయ అధికారి ఎ.వి.రామానుజన్ రెడ్డి

సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 04:

సింహాద్రిపురం మండలంలోని రైతులకు 50 శాతం సబ్సిడీ (రాయితీ) పై కందులు, రాగుల విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎ.వి.రామానుజన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులు వెంటనే తమ సంబంధిత రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి లబ్ధి పొందాలని కోరారు.కందులలో ఎల్అర్జి 105,ఎల్అర్జి 133/33 రకాలు అందుబాటులో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.కందులు నాలుగు కేజీల ప్యాకెట్ పూర్తి ధర 504 రూపాయలు 50 శాతం రాయితీ పోగా రైతు చెల్లించవలసినది 252 రూపాయలు.అలాగే రాగులు నాలుగు కేజీల ప్యాకెట్ పూర్తి ధర 376 రూపాయలు 50 శాతం రాయితీ పోగా రైతు చెల్లించవలసినది 188 రూపాయలు కావున రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని పేర్కొన్నారు.ప్రస్తుత ఖరీఫ్ 2026 సీజన్‌కు సంబంధించి వివిధ పంటలు సాగు చేసిన రైతులందరూ తప్పనిసరిగా 'ఈ-పంట' (ఈ -క్రాప్) నమోదు చేయించుకోవాలని ఏవో రామానుజన్ రెడ్డి స్పష్టం చేశారు.ఇప్పటికే పంట బీమా (ఇన్సూరెన్స్) ప్రీమియం చెల్లించిన రైతులకు బీమా పరిహారం రావాలంటే,వారి పేర్లు ఖచ్చితంగా 'ఈ-పంట' పోర్టల్‌లో నమోదై ఉండాలని నమోదు లేకపోతే ఇన్సూరెన్స్ వర్తించదని అధికారులు హెచ్చరించారు.కావున రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, త్వరితగతిన విత్తనాలు పొందడంతో పాటు ఈ-పంట నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు.

# రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి అత్యంత ముఖ్యం

## -వెలిదండ్ల, ఇప్పట్ల పంప్ హౌస్‌లను పరిశీలించిన తుంగభద్ర : మారెడ్డి జోగిరెడ్డి



లింగాల కదిలించే వార్త ఆగస్టు 4

లింగాల మండలంలోని వెలిదండ్ల, ఇప్పట్ల పంప్ హౌస్‌లను తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లింగాల మండల అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి , పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ,రైతులకు సాగునీరు సకాలంలో, ఎలాంటి అంతరాయం లేకుండా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పంప్ హౌస్‌ల పనితీరు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన మరమ్మతులు, నిర్వహణ పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. సాగునీటి విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఎకరాకు నీరు చేరేలా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, సాగునీటి వ్యవస్థను మరింత బలోపేతం చేసివ్యవసాయాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని మారెడ్డి జోగిరెడ్డి స్పష్టం చేశారు.

# మీడియా కృషితో ప్రత్యేక బస్సు

## - సిపిఐ.ఏఐఎస్ఎఫ్





కమలాపురం కదిలించే వార్త ఆగస్టు 04

సిపిఐ.ఏఐఎస్ఎఫ్. మీడియా కృషితో ప్రత్యేక బస్సు వివరాల్లోకి వెళ్తే కమలాపురం నుండి కడప కు స్పెషల్ బస్సు వేయడంతో సిపిఐ నియోజవర్గ కార్యదర్శి జి నాగేశ్వరరావు ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కోకటం షేక్ సాదిక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిసి బస్సుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది విద్యార్థులకు ఉద్యోగస్తులకు కమలాపురం పట్టణం నుండి కడపకు వెళ్లేందుకు ఉదయం ప్రత్యేక బస్సులు వేయాలని కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం మీడియా. విద్యార్థులు వారు అనేక దశలవారి ఆర్టీసీ అధికారులకు అనేకమార్లు విన్నవించుకోవడం ద్వారా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వారు దీనిపైన ధర్నా చేస్తామని చెప్పడంతో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు వేయడం జరిగింది. బస్సు వేయడం ద్వారా విద్యార్థులకు చదువు ఆటంకం కలగకుండా సరైన టైంలో కాలేజీలకు స్కూళ్లకు వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు . ప్రజలు విద్యార్థులు ప్రత్యేక బస్సు వేయడం వల్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# బీసీ వసతిగృహంలో మెనూ అమలు చేయని వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి --

## - ఏ ఐ ఎస్ పి కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు4

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని విపరాణపల్లి బీసీ వసతిగృహంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయకపోవడంతో పాటు వసతిగృహ నిర్వహణ కూడా అత్యంత అధ్వాన్నంగా ఉందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ ఏ ఐ ఎస్ పి కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించాల్సిన పోషకాహారాన్ని పూర్తిస్థాయిలో అందించడం లేదని, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ కేవలం రికార్డులకే పరిమితమైందని ఆరోపించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అందించాల్సిన ఆహార పదార్థాలు సక్రమంగా అందడం లేదని తెలిపారు.అదేవిధంగా వసతిగృహంలో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, గదుల నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు తదితర అంశాలు కూడా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని పేర్కొన్నారు. హాస్టల్‌లోని నిర్వహణ లోపాల కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.కాబట్టి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు వెంటనే విపరాణపల్లి బీసీ వసతిగృహాన్ని తనిఖీ చేసి, మెనూ అమలు చేయడంలో మరియు వసతిగృహ నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వార్డెన్‌పై కఠిన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వసతిగృహంలో ఉన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కోరారు.లేనిపక్షంలో విద్యార్థులను సమీకరించి బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# విద్యాశాఖ మంత్రి పదవికి నారా లోకేష్ నైతిక బాధ్యతలు వహిస్తూ రాజీనామా చేయాలి

## .....డీఎస్సీ అభ్యర్థులకు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పాలి

## - నియోజకవర్గ ఇన్చార్జ్ నరేన్ రామానుజన్ రెడ్డి




కమలాపురం కదిలించే వార్త ఆగస్టు 04

కమలాపురం నగర పంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నరేన్ రామానుజన్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం ఉంచారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీఎస్సీ అభ్యర్థులకు, వారి తల్లిదండ్రులకు బేషరతుగా క్షమాపణలు చెప్పి విద్యాశాఖ మంత్రి పదవికి నారా లోకేష్ నైతిక బాధ్యతలు వహిస్తూ రాజీనామా చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ డిమాండ్ చేశారు. డిఎస్సీ నిర్వహణ జరిగిన అక్రమాలు కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తున్నాయని, మరి అలాంటప్పుడు లోకేష్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. క్రికెటర్ సిరాజ్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సింధు తదితరులు దేశం తరపున ఆడినందుకు వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారన్నారు. అదే విధంగా మన రాష్ట్రానికి చెందిన దుర్గయ్య దేశం తరపున ఆడాడని, అతను టెట్ తో పాటు డీఎస్సీ రాసినా పోస్టింట్ ఇవ్వలేదన్నారు. ఏపీ ఎస్సీఈఆర్టీలో ప్రశ్న పత్రాలు అప్లోడ్ చేసే తాత్కాలిక ఉద్యోగి నవీనక్కు డీఎస్సీలో ఫస్ట్ ర్యాంక్ వచ్చిందని మొదటి ఆన్లైన్లో పెట్టారని, తర్వాత రోజు అతడి పేరును ఆన్లైన్ నుంచి తొలగించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఎస్సీఈఆర్టీ ఉద్యోగి అని తెలిసి ప్రశ్న పత్రం లీక్ చేసి ఉండవచ్చని అనుమానించి ఆన్లైన్లో అతడి పేరు తొలగించారని స్పష్టం చేశారు. డీఎస్సీ పరీక్ష నిర్వహణ అనంతరం జీఓ మార్చి స్పోర్ట్స్ కోటాలో టెట్. లో టీడీపీ నాయకులు రూ.15 లక్షలకు డీఎస్సీ పోస్టులు అమ్ముకున్నారని, వైరల్ అయిన వాయిస్ రికార్డింగ్ ఆయన సెల్ఫోన్ ద్వారా వినిపించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్లో సైతం అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. కేవలం 16వేల పోస్టుల భర్తీలోనే ఇన్ని అక్రమాలు జరిగాయని, జగనన్న తన హయాంలో 1.40లక్షల సచివాలయ పోస్టులు భర్తీ చేశారని, ఒక్క చిన్న పొరపాటు కూడా జరగలేదని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో డీఎస్సీలో జరిగిన . అక్రమాలపై మంత్రి లోకేష్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రెడ్డింవెంకటసుబ్బారెడ్డి, రాజుపాలెం ఉత్తమ రెడ్డి,రాజుపాలెం సుబ్బారెడ్డి, మారుజోల్ల శ్రీనివాసరెడ్డి, సాదిక్ , గంగాధర్ రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, విశ్వనాథరెడ్డి,పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీహెచ్‌సీ లో ప్రపంచ తల్లిపాల వారోత్సవల అవగాహన కార్యక్రమం





కమలాపురం కదిలించే వార్త ఆగస్టు 04ప్రపంచ తల్లిపాల వారోత్సవం (ఆగస్టు 1--7) సందర్భంగా సీహెచ్‌సీ కమలాపురంలో గర్భిణీలు మరియు బాలింతల కోసం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ వైద్యురాలు డాక్టర్ శిరీష మరియు శిశు వైద్య నిపుణులు డాక్టర్ పవన్ కుమార్ పాల్గొని, పుట్టిన వెంటనే మొదటి గంటలోనే తల్లిపాలను ప్రారంభించడం, మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచి అనేక అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని తెలిపారు. అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, తల్లి-శిశువు మధ్య అనుబంధం బలపడుతుందని వివరించారు. మరియు గర్భిణీలు, బాలింతలు తల్లిపాలపై ఉన్న అపోహలను నమ్మకుండా వైద్యుల సూచనలు పాటించాలని, ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించాలని వైద్యులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో , నర్సింగ్ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'మై భారత్' ప్రతిజ్ఞతో యువతలో జాతీయ చైతన్యం

## -వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం

## -- భారీ ర్యాలీ నిర్వహణ







వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 4 :

స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం "మై భారత్" అవగాహన కార్యక్రమం, ప్రతిజ్ఞ, చైతన్య ర్యాలీ ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషాశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. ఉషాశ్రీ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. వికసిత భారత్ లక్ష్య సాధనకు విద్యార్థులు "మై భారత్" వేదిక ద్వారా జాతీయ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులందరూ జాతీయ సేవ, ఐక్యత, సామాజిక బాధ్యతలను పాటిస్తామని "మై భారత్" ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞ అనంతరం కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన చైతన్య ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా సాగింది. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని దేశభక్తి, యువజన సాధికారతపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమాన్ని మై భారత్ కో-ఆర్డినేటర్ కె. రాజారెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 కో-ఆర్డినేటర్ జనార్ధన, యూనిట్-2 కో-ఆర్డినేటర్ కుమార్ రాజా పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాజియా బేగం, అధ్యాపకులు నాగేంద్ర, డాక్టర్ సతీష్, డాక్టర్ హరిత, మసూద్, వినోద్, ప్రసాద్, పీడీ తేజేంద్ర, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల్లో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు క్షేత్రస్థాయి అవగాహన

## -నీటి సంరక్షణ, తేమ నిల్వకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## -కేవీకే శాస్త్రవేత్తలు






వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 4 : ఉద్యాన పంటలపై ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), వనిపెంట శాస్త్రవేత్తలు సూచించారు. మంగళవారం నందిపల్లి గ్రామంలో కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్, వేంపల్లి ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కేవీకే హెడ్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ నీటి ఎద్దడి ఏర్పడిన తోటల్లో విధానాన్ని అమలు చేయాలని, ఫారం పాండ్లు తవ్వించుకోవాలని, మొక్కల పాదుల్లో వీడ్ మ్యాట్ పరచడం ద్వారా కలుపు నివారణతో పాటు తేమను ఎక్కువకాలం నిల్వ ఉంచవచ్చని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు పోటాష్ ఆధారిత ఎరువులను ఆకులపై పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్ మాట్లాడుతూ చీనీ పంటలో కొమ్మల కత్తిరింపుల అనంతరం కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును లీటరు నీటికి మూడు గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు. బంకగారే తెగులు నివారణకు మొక్క మొదళ్లకు ఒక శాతం బోర్డో పేస్ట్ పూయాలని తెలిపారు.వేంపల్లి ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల్లో నీటి నిల్వ కోసం ఫారం పాండ్ల నిర్మాణానికి ప్రభుత్వం 50 శాతం రాయితీతో గరిష్టంగా రూ.90 వేల వరకు సబ్సిడీ అందజేస్తోందని రైతులకు వివరించారు.అనంతరం శాస్త్రవేత్తల బృందం నందిపల్లి గ్రామంలోని చామంతి, అరటి, చీనీ తోటలను పరిశీలించి రైతులకు పంటల నిర్వహణపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కేవీకే విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీవిద్య రాణి, రైతు సేవా కేంద్ర వ్యవసాయ సహాయకుడు ప్రసన్నకుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గండిక్షేత్రంలో శ్రావణమాస ఉత్సవాలకు సర్వం సిద్ధం

## - ఆగస్టు 13 నుంచి సెప్టెంబర్ 11 వరకు వైభవంగా నిర్వహణ

## -- వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



గండి(కదిలించే వార్త)ఆగస్టు 4: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 13వ తేదీ నుంచి సెప్టెంబర్ 11వ తేదీ వరకు శ్రావణమాస ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్, ఆలయ చైర్మన్ వెంకటస్వామి తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను సోమవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు.శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, ప్రత్యేక క్యూ లైన్లు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ దీపాల అలంకరణ, తాగునీటి సదుపాయం, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు ఈ ఏడాది శ్రావణమాస ఉత్సవాల్లో భక్తులందరికీ సమాన ప్రాధాన్యం కల్పించేందుకు విఐపీ దర్శన పాసులను పూర్తిగా రద్దు చేసినట్లు అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ వెల్లడించారు. భక్తులు సహకరించి స్వామివారి దర్శనాన్ని సక్రమంగా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి, పాలకమండలి సభ్యులు గణపతి రెడ్డి, రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏనుగుల దాడుల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలి


## -నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తులసి రెడ్డి



వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 4 :
రాష్ట్రంలో ఏనుగుల దాడులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ప్రాణ, ఆస్తులను రక్షించేందుకు ప్రభుత్వం శాశ్వత చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి డిమాండ్ చేశారు.సుండుపల్లి మండలం మాచిరెడ్డిగారిపల్లెలో వరుసగా రెండు రోజుల పాటు ఏనుగులు మామిడి తోటలను ధ్వంసం చేయడం ఆందోళనకరమన్నారు. శనివారం రాత్రి చంద్రాయుడుకు చెందిన 10 ఎకరాల మామిడి తోట, ఆదివారం రాత్రి గణపతి నాయక్‌కు చెందిన 12 ఎకరాల మామిడి తోటను ఏనుగులు ధ్వంసం చేశాయని తెలిపారు.అటవీ శాఖ మంత్రి కర్ణాటక నుంచి తీసుకొచ్చిన కుంకీ ఏనుగులు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయో, వాటి ద్వారా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో ప్రజలకు స్పష్టత లేదని విమర్శించారు. ఏనుగుల సంచారంతో గ్రామాల్లో ప్రజలు భయాందోళనల మధ్య జీవిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు పంటలు, ఆస్తులు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని తులసి రెడ్డి కోరారు.

# మండలి వెంకటకృష్ణారావు ఆదర్శప్రాయ నాయకుడు

## -101వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లె (కదిలించే వార్త)ఆగస్టు 4: స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు చరితార్థుడు, చరిత్రకారుడు, కారణజన్ముడు, యుగపురుషుడని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. మంగళవారం వేంపల్లిలో మండలి వెంకటకృష్ణారావు 101వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పిలుపుతో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మండలి వెంకటకృష్ణారావు అని పేర్కొన్నారు. జీవితాంతం ఖద్దరు దుస్తులు ధరించిన గాంధేయవాదిగా, మంత్రిగా ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించిన నిరాడంబర నాయకుడిగా ఆయన నిలిచారని అన్నారు.మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన మండలి వెంకటకృష్ణారావు, 1972లో అవనిగడ్డ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషమన్నారు. పీవీ నరసింహారావు, జలగం వెంగళరావు మంత్రివర్గాల్లో మంత్రిగా సేవలందించారని గుర్తుచేశారు.1977 దివిసీమ ఉప్పెన సమయంలో క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా నిలిచి సేవలందించారని, దివిసీమ ప్రాంతంలో 15 వేల ఎకరాల బంజరు భూములను పేదలకు పంపిణీ చేసి "దివిసీమ గాంధీ"గా గుర్తింపు పొందారని తెలిపారు. 1975లో హైదరాబాద్‌లో తొలి ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించి తెలుగు భాష, సంస్కృతి, సాహిత్యానికి విశ్వవ్యాప్త గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు.నేటి సమాజంలో మండలి వెంకటకృష్ణారావు వంటి మానవతావాదుల జీవితాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తులసి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, రాఘవయ్య, చిన్నకోట్ల నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీపై వైసీపీ ఆరోపణలు అవాస్తవం

## - అక్రమాలు జరిగాయని నిరూపిస్తే బహిరంగ చర్చకు సిద్ధం
## -- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీటెక్ రవి



వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 4:
డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి పేర్కొన్నారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆధారాలతో నిరూపిస్తే బహిరంగ చర్చకు సిద్ధమని వారు సవాల్ విసిరారు.మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, డీఎస్సీ అంశంపై వైసీపీ నాయకులు మోకాలికి బోడిగుండుకు లంకె వేసినట్లు అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా కూటమి ప్రభుత్వం పలు సంస్కరణలు అమలు చేస్తోందని, మంత్రి నారా లోకేష్ ప్రతిష్టతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు.నేటి సాంకేతిక యుగంలో ఏ అక్రమం జరిగినా కొద్ది గంటల్లోనే వెలుగులోకి వస్తుందని, డీఎస్సీ నియామకాలు పూర్తిగా పారదర్శకంగా జరిగాయని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించిందన్నారు.భవిష్యత్తులో విడుదల చేయనున్న జాబ్ క్యాలెండర్‌ను అడ్డుకోవాలనే దురుద్దేశంతోనే వైసీపీ డీఎస్సీపై అనవసర ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన 16 వేల మంది అభ్యర్థులను తొలగించాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేశారని, ఇది నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడటమేనని ఆరోపించారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత ఉపరాష్ట్రపతిని మర్యాద పూర్వకంగా కలసిన ఏపి కూటమి ఎంపీల బృందం



చిత్తూరు కదిలించే వార్త ఆగస్ట్ 4 చిత్తూరు ఎంపీ న్యూఢిల్లీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వరమని కొనియాడారు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.మంగళవారం చిత్తూరు ఎంపీ ప్రసాదరావు తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలో తన సహచర ఎంపిల బృందంతో కలసి..భారత ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ను., ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం, రైతులు-మహిళలు సాగించిన 1,631 రోజుల పోరాటం, అలాగే 2024 జూన్ 2 నుండి అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా పునరుద్ధరించిన చారిత్రక నిర్ణయం వంటి అంశాలను ఈ పుస్తకం కళ్ళకు కట్టినట్లు వివరిస్తుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల సమర్థవంతమైన నాయకత్వంలో, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అమరావతిని ప్రజల ఆకాంక్షల మేరకు ప్రపంచ స్థాయి రాజధానిగా, సంపద సృష్టి, ఆవిష్కరణ, ఆధునిక సాంకేతికతకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేంకు మన ఆంధ్రప్రదేశ్ కూటమి ఎంపిల బృందం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.

# ఈ నెల 10న కమలాపురంలో జరిగే భారీ ర్యాలీ

## .......డీఎస్సీ-2025లో జరిగిన అక్రమాలు, అవకతవకలను నిరసిస్తూ ర్యాలీ
## ...నియోజకవర్గ ఇన్చార్జ్ నరేన్ రామానుజన్ రెడ్డి



కమలాపురం కదిలించే వార్త ఆగస్టు 04
ఈ నెల 10న కమలాపురంలో జరిగే భారీ ర్యాలీని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నరేన్ రామాంజులరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన టౌన్ హాల్ సమావేశంలో ఆయన డీఎస్సీ అక్రమాలపై చేపట్టాల్సిన నిరసన కార్యక్రమాల పై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాన్ఫోర్డ్ యూనివర్శిటీలో చదివిన లోకేష్ రాష్ట్రంలోని యువత విద్యార్థుల గురించి ఆలోచించడం లేదన్నారు. అందరికి విద్యా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఒక మనిషిని ఉన్నత స్థానంలో నిలబెట్టేది, సమాన స్థాయి కల్పించేంది విద్యేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో 40 ఏళ్లలోపు 56శాతం మంది ఉన్నారని జగనన్న విద్యార్థుల కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ఇందులో భాగంగానే ఇంగ్లీష్ మీడియం అమ్మఒడి, నాడునాడు, విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు.. మెడికల్ కళాశాలలు, తదితర పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం వాటన్నింటిని పట్టించుకోలేదన్నారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. యువత. విద్యార్థులను విస్మరిస్తే వారు చెడుదారిపడతారని, అపుడు మేము చెప్పింది వింటారని లోకేష్ చంద్రబాబు మైండ్ గేమ్ ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా డీఎస్సీలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై నిగ్గు తేల్చే వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. లక్షల మంది జీవితాలతో కూటమి నాయకులు ఆడుకుంటున్నారని, ఈ ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గర పడతాయని స్పష్టం చేశారు. ఈ నెల 6నుంచి 9 వరకు రిలే నిరాహార దీక్షలు చేపడతామని, 10 కమలాపురం పట్టణంలో భారీ ర్యాలీ చేద్దామని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి డీఎస్సీ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు, యువత, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డికొండారెడ్డి వైయస్సార్సీపి తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుకు తొలి రక్షణ కవచం తల్లిపాలే

## - ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో అవగాహన -- తొలి గంటలోనే ముర్రుపాలు ఇవ్వాలని సూచన





వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 4:
నవజాత శిశువు ఆరోగ్యానికి తల్లిపాలే తొలి రక్షణ కవచమని వేంపల్లె ఐసీడీఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం చింతలమడుగుపల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.బిడ్డ పుట్టిన వెంటనే తల్లి నుంచి వచ్చే తొలి ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, పుట్టిన గంటలోపే శిశువుకు తాగించడం అత్యంత అవసరమని తెలిపారు. ఆరు నెలల వయస్సు వరకు కేవలం తల్లిపాలను మాత్రమే అందించాలని, అనంతరం తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం ఇవ్వాలని సూచించారు.శిశువు ఆరోగ్యం, ఎదుగుదల, మేధో వికాసానికి తల్లిపాలే బలమైన పునాది అని పేర్కొంటూ, తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించి ప్రతి తల్లిలో అవగాహన కల్పించడమే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని వివరించారు.అదే విధంగా మండలంలోని కుప్పాలపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సుభద్ర ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమాల్లో మహిళా పోలీస్ అమీర్ జాను, సుధా, అంగన్వాడీ కార్యకర్తలు రాజకుమారి, దిల్షాద్, వరలక్ష్మి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

# పైప్‌లైన్ పనులు.. ప్రజలకు నరకయాతన

## - రోడ్డుపై మట్టి పేరుకుపోవడంతో పాదచారులకు తీవ్ర ఇబ్బందులు
## -- వెంటనే చర్యల తీసుకోవాలి



వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 4: వేంపల్లె లోని రోడ్లు--భవనాల శాఖ కార్యాలయానికి వెళ్లే రహదారిలో పైప్‌లైన్ పనుల అనంతరం రోడ్డుపై మట్టిని తొలగించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయిబాబా ఆలయం సమీపంలో పైప్‌లైన్ కోసం గుంతలు తవ్వి పూడ్చిన తర్వాత మట్టిని రోడ్డుపైనే వదిలేయడంతో వర్షాలకు బురదగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ మార్గంలో నిత్యం విద్యార్థులు, ఉద్యోగులు, స్థానికులు రాకపోకలు సాగిస్తుండగా బురద కారణంగా నడవడమే కష్టంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమీపంలో గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ఉండటంతో గ్యాస్ పనుల కోసం వచ్చే మహిళలు, వృద్ధులు బురదలో జారిపడతామేమోనని భయాందోళన చెందుతున్నారు.సమస్యపై సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని వెంటనే తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.కార్యాలయాలకే పరిమితం కాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, ప్రజాప్రతినిధులు కూడా స్పందించి రహదారిని సాధారణ స్థితికి తీసుకురావాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం ఈ రహదారిలో ప్రయాణించే ప్రతి ఒక్కరికీ నడకే నరకయాతనగా మారిందని ప్రజలు వాపోతున్నారు.

# వేంపల్లె లో పోలీసుల విజిబుల్ ఫుట్ పెట్రోలింగ్

## -ఆక్రమణల తొలగింపు.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఈ-చలాను





వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 4 :
వేంపల్లె పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు సీఐ టీ. నరసింహులు ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం విజిబుల్ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ప్రధాన రహదారుల్లో కాలినడకన గస్తీ నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై భద్రతా పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్‌కు ఆటంకంగా మారిన రహదారి ఆక్రమణలను తొలగించి, వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా చర్యలు చేపట్టారు. అనంతరం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ఈ-చలాన్లు విధించారు.ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని సీఐ సూచించారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ కోసం ఇలాంటి విజిబుల్ ఫుట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.


# కసనూరులో ఆరో విడత భూ రీ-సర్వేపై అవగాహన సమావేశం




సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 4
సింహాద్రిపురం మండలం కసనూరు గ్రామసచివాలయంలో భూ రీ-సర్వే ప్రక్రియపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భూముల రీ-సర్వేను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు ప్రజలకు వివరించారు.లి రీ-సర్వే సమయంలో భూ యజమానులు అవసరమైన పత్రాలతో సహకరించాలని, భూముల హద్దుల నిర్ధారణ, రికార్డుల సవరణ వంటి అంశాల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని సూచించారు. రీ-సర్వే ద్వారా భూ రికార్డుల్లో ఖచ్చితత్వం పెరిగి, భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గుతాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పులివెందుల సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి , ఎంఆర్వో (తహశీల్దార్), అనురాధ డిప్యూటీ తహశీల్దార్, హరిబాబు వీఆర్వో పుష్పరాజు, పాటు రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కమల్ అమృత్ వాణి-217



సేవయా లభతే ప్రీతిః సేవయా లభతే యశః।
నిష్కామసేవయా నిత్యం పావనం జాయతే మనః॥

తాత్పర్యం.

నిస్వార్థ సేవ మనసును పవిత్రం చేస్తుంది.యశస్సును అందిస్తుంది.మానవత్వానికి ప్రతి రూపమవుతుంది.ప్రతిఫలం ఆశించకుండా చేసిన సహాయమే గొప్పది.చిన్న సేవ కూడా గొప్ప మార్పును తీసుకురాగలదు.

సేవాభావం సమాజంలో స్నేహాన్ని పెంచుతుంది.సేవే మానవ జీవితానికి నిజమైన సార్థకత.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## షష్టి--మంగళవారం సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు. గోపీనాథ్



తిరుపతి రూరల్ కదిలించే వార్త ఆగస్టు 4

తిరుపతి నగరంలోని శ్రీ కరు మారియమ్మ ఆలయంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి మంగళవారం షష్టి తిథి ఒకే రోజున రావడంతో విశేష ఆధ్యాత్మిక వైభవం నెలకొంది. ఈ అరుదైన పుణ్య సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించి, సుగంధ పరిమళ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక అర్చనలు, హారతులు నిర్వహించి భక్తులకు దివ్య దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఈ పవిత్ర దినాన శ్రీ సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించి పూజిస్తే ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతానాభివృద్ధి, శత్రు నివారణతో పాటు సకల శుభఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, ప్రధాన అర్చకులు వేలాయుధం స్వామి, కుప్పిరెడ్డి రామకృష్ణారెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, హరి కుమారి, బాలాజీ, మునిరాజా, రేవతి, ఉషారాణి, గీతమ్మ, ప్రియాంకతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## ఆదర్శమూర్తి మండలి వెంకటకృష్ణ రావు జయంతి సందర్భంగా నివాళులర్పించిన జాయింట్ కలెక్టర్ గోవిందరావు



తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 4 ఆగస్టు

తిరుపతిలో కలెక్టర్ కార్యాలయంలో సమాజ సేవ, ప్రజా సంక్షేమం, విద్యా రంగం అభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం విశేష కృషి చేసిన ఆదర్శ మూర్తి మండలి వెంకట కృష్ణారావు సేవలు చిరస్మరణీయమని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు పేర్కొన్నారు.మండలి వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, మండలి వెంకట కృష్ణారావు ప్రజా జీవితంలో విలువలకు, సిద్ధాంతాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని అన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా మండలి వెంకట కృష్ణారావు ప్రజల మనస్సుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. పదవులను ప్రజాసేవకు ఒక సాధనంగా భావించి, సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, ప్రోత్సాహానికి మండలి వెంకట కృష్ణారావు చేసిన కృషి ప్రత్యేకంగా గుర్తించదగినదని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా జీవితంలో నిజాయితీ, నిబద్ధత, సేవాభావంతో పనిచేసిన మహనీయుల జీవిత చరిత్రలను యువత తెలుసుకోవడం ద్వారా సమాజం పట్ల బాధ్యత, సేవా దృక్పథం పెంపొందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ సీఈవో యశ్వంత్. స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఆర్ లోకనాథం జిల్లా టూరిజం శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, సమాచార శాఖ డిడి గురు స్వామి శెట్టి కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి నివాళులర్పించారు.

## మహమ్మద్ షబ్బీర్ కుమారుడి రిసెప్షన్‌లో సందడి

**- నూతన దంపతులను ఆశీర్వదించిన బీటెక్ రవి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 4 :


మాజీ ఏపీ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుక మంగళవారం వేంపల్లె లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి), రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన వారు, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం మహమ్మద్ షబ్బీర్ కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, జీవీ రమణ, కొండయ్య, భాస్కర్, నాగభూషణం, మహమ్మద్ అలీ (సెట్), పోతిరెడ్డి శివతో పాటు పలువురు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బంధుమిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆ దారిలో నడవాలంటే నరకయాత్రే..!

**-పుల్లయ్యతోటలో అధ్వాన్న డ్రైనేజీ**

**-మురుగునీటిలో ప్రజల జీవనం**


**-అధికారుల నిర్లక్ష్యంతో నిత్యం అవస్థలు.. అంటువ్యాధుల భయంతో బిక్కుబిక్కుమంటున్న స్థానికులు**





వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 4 : వేంపల్లె పట్టణంలోని పుల్లయ్యతోట ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో స్థానికులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ కాలువలు చెత్తతో నిండిపోవడంతో మురుగునీరు రహదారులపై నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ఈ సమస్యపై పలుమార్లు గ్రామ పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఈ దారిలోనే ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు, మహిళలు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించాల్సి వస్తోందని, గుంతలు, మురుగునీటి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. వర్షం కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారి రహదారిలో నడవడం కూడా కష్టసాధ్యమవుతోందని వాపోయారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ కాలువలను శుభ్రపరచడంతో పాటు మురుగునీటి నిల్వను తొలగించి, రహదారిని మరమ్మతు చేసి శాశ్వత పరిష్కారం కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.


## బ్రహ్మంగారిమఠంలో వైభవంగా వాసవి అమ్మవారికి 'శాకాంబరీ దేవి' అలంకారం



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 4

మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆషాడ మాసం మంగళవారాన్ని పురస్కరించుకుని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ అయ్యపు వెంకట సురేష్ బాబు, కమిటీ సభ్యులు మరియు ఆర్యవైశ్య మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో అత్యంత వైభవంగా అలంకరణ చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళామణులు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించి, ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సరియైన సమయానికి వర్షాలు కురిసి, పంటలు పుష్కలంగా పండాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నెలకొనాలనే సంకల్పంతో ఈ శాకాంబరీ దేవి అలంకారాన్ని పూజించడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు తెలిపారు.

**అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు**



ఈ పూజా కార్యక్రమంలో భాగంగా జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి మఠం పీఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వామి, అచలానంద స్వామి ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ విరజానంద స్వాములవారు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే టీడీపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ సాంబశివరెడ్డి, మండల సీనియర్ నాయకులు ఎస్.ఆర్. శ్రీనివాసులురెడ్డితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వై వీ యు అధికారులకు గజమాలతో సన్మానం.

**- ప్రైవేట్ డిగ్రీ కాలేజ అసోసియేషన్ బృందం..**



కడప ఆగస్టు 4 కదిలించే వార్తకడప జిల్లా యోగి వేమన యూనివర్సిటీ నూతన డీన్, సీడీసీ గా వెంకట రామి రెడ్డి, కంట్రోల్లర్ అఫ్ ఎక్సమినేషన్స్ గా టి.లక్ష్మి ప్రసాద్ లు నియమితులైయిన సందర్భంగా వై వి యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ అసోసియేషన్ తరపున శాలువా గజమాలతో సన్మానం చేయడం జరిగింది. అలాగే విద్యార్థుల శ్రేయస్సుకోసం తమవంతు కృషి చేయాలనీ కోరారు. వైవీయు అనుబంధ కళాశాలాలు నాయకులతో డీన్, సీడీసీ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కళాశాలల ఎదుగుదల కోసం యూనివర్సిటీ అన్ని విధాలా సహకారం ఇస్తుందని పేర్కొన్నారు. కంట్రోల్లర్ అఫ్ ఎక్సమ్ లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ అకాడమిక్ ఇయర్ వృధా కాకుండా, టైం కి ఎగ్జామ్స్ పెడుతూ, రిజల్ట్స్ టైంకి ఇస్తూ పిల్లలకు కళాశాలలకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలల కరెస్పాండంట్లు శ్రీనివాసులు, రమణ, నరసింహులు, నాగేశ్వరరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, సుధీర్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఉనికి కోసం వైసిపి అలజడులు సృష్టిస్తోంది

**-అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం**

**-రాంనగర్ 80 ఫీట్ రోడ్డులో ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమం**

**- ఎమ్మెల్యే దగ్గుపాటికి ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు**

**- రెండేళ్లలో రూ.1296 కోట్లతో సంక్షేమం,అభివృద్ధి చేశామన్న దగ్గుపాటి**

**-ఉరవకొండలో వైసిపి నాయకుల నిరసనపై ఆగ్రహం**





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 04 :

స్థానిక సంస్థల ఎన్నికల వేళ తమ ఉనికి కోసం రాష్ట్రంలో వైసిపి అలజడులు సృష్టిస్తోందని.. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలోని 35వ డివిజన్, రాంనగర్ 80ఫీట్ రోడ్డులో ఆయన ఇవాళ ఇంటింటికి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు. కూటమి నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రత్యేకంగా ఆరా తీశారు. కాలనీలో ఎమ్మెల్యే దగ్గుపాటికి మంచి స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తనలానే.. విధ్వంసకర పాలన చేస్తారని ఊహించారని.. కానీ ఈ రెండేళ్లలో జరిగిన కార్యక్రమాలు చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. ఆయన గత ఐదేళ్లలో చేసిన పనులకు రాష్ట్రం ఎంతో నష్టపోయిందన్నారు. 2014 నుంచి 19 వరకు దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి కనిపించిందన్నారు. కానీ జగన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారని అన్నారు. ఆ తర్వాత ఈ రెండేళ్లలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు గారు రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని.. మరోవైపు రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు కూడా తీసుకొస్తున్నారని అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోనే రూ.1296 కోట్లతో ఈ రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. 25 ఏళ్ల నుంచి ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించామన్నారు. రానున్న మూడేళ్లలో మరో మూడు వేల కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం రెండేళ్లలో చేసిన కార్యక్రమాలను చూసి ఓర్వలేక స్థానిక సంస్థల ఎన్నికల్లో.. తమను ఎవరూ పట్టించుకోరన్న ఉద్దేశంతోనే ఏదో ఒక ఆందోళనలు, నిరసనలు చేస్తున్నారన్నారు. మెగా డీఎస్సీలో అక్రమాలపై ఒక్క ఆధారం చూపించమని... సవాల్ విసిరితే ఒకరు కూడా ముందుకు రారన్నారు. 16,347 ఎంతో కష్టపడి ఉద్యోగాలు తెచ్చుకుంటే వారిని అవమానించేలా పేపర్ లీకేజీ, లంచాలు తీసుకున్నారని ఆరోపణలు చేస్తున్నారన్నారు. అనంతపురం జిల్లాలో కూడా ఒక పెద్ద మనిషి మెగా డీఎస్సీపై పదేపదే ఆరోపణలు చేస్తున్నారని... 16,347 మందిలో ఒకరైన డబ్బు ఇచ్చినట్టు చెప్పించాలని సవాల్ విసిరారు. ఉరవకొండలో వైసీపీ నాయకులు మంత్రి పయ్యావుల కేశవ్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక.. తమ ఉనికి కోసం నిరసన కార్యక్రమాలు చేపట్టారన్నారు. 900 కోట్లతో కమ్యూనిటీ డ్రిప్, 3500 కోట్లతో హంద్రీనీవా కాలువ వెడల్పు చేయడం వంటి అనేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో మేము ఉన్నామని చెప్పుకునేందుకు వైసిపి నాయకులు రోడ్లపైకి వచ్చి హంగామా చేశారన్నారు. ప్రజలు ఇప్పటికే వైసీపీ వారిని సార్వత్రిక ఎన్నికల్లో 11 స్థానాలకు పరిమితం చేశారని... స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఇంకా గట్టిగా తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్, మాజీ కార్పొరేటర్ రాజారావు, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, తెలుగుదేశం పార్టీ నాయకులు చరణ్, సుధాకర్, ప్రవీణ్, సాయి, అంజి, గోళ్ళ సుధాకర్ నాయుడు, నెట్టెం బాలకృష్ణ, పరమేశ్వర్, కడియాల కొండన్న, పాటిల్ మధు కుమార్, కంతాదేవి, అలివేలమ్మ, దళవాయి మహేశ్వరి, టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## కడప నగరానికి శాశ్వత తాగునీటి పరిష్కారం చూపాలి:

### - అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య




కడప ఆగస్టు 4 కదిలించే వార్త

కడప నగర ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం గండి ప్రాంతంలోని నీటి పంప్‌హౌస్, ఎండిపోయిన బావులను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. మైలవరం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ గండికి నీరు చేరలేదన్నారు. పెన్నా నదిపై లింగంపల్లి వద్ద చెక్‌డ్యామ్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి హయాంలో రూపొందించిన సోమశిల బ్యాక్‌వాటర్ తాగునీటి ప్రణాళికను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమల్ బాషా, దాసరి శ్రీనివాసులు, పాల్ సుధాకర్, శీలం గంగయ్య, షమీర్ హుస్సేన్, షేక్ జబీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మాతృ ఆరోగ్య వ్యవస్థ బలోపేతం కోసం క్యాస్కేడ్ శిక్షణ




అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, ఆగస్టు 04 :

మాతృ ఆరోగ్య సేవలను బలోపేతం చేయడం కోసం ఆరోగ్య సిబ్బందిలో క్లినికల్ నైపుణ్యాలను మెరుగుపరచడం కోసం శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్ హెచ్ ఎం అధికారి రెడ్డి చెప్పారు .స్వస్తి సంస్థ, అధునా, ఫెడరేషన్ ఆఫ్ ఆబ్స్టెట్రిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా (ఖీూ+ూ×) మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా ఒకరోజు శిక్షణను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం సమావేశ మందిరంలో ప్రసూతి నిపుణులు, గైనకాలజిస్టులు మరియు లేబర్ రూమ్ స్టాఫ్ నర్సులు శిక్షణ అందించారు. కార్యక్రమానికి జిల్లా ఆరోగ్య సేవల సమన్వయకర్త డేవిడ్ సెల్వరాజ్ కూడా పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ కార్యక్రమం డా. ఆర్. సుచిత్ర, అసిస్టెంట్ ప్రొఫ్. డా. బాల హర్షిత తేజ మరియు డా. రాధిక జ్యోతి (గైనకాలజిస్ట్) నిర్వహించారు. స్వస్తి బృందం సాంకేతిక సహకారం అందించింది. శిక్షణలో పాల్గొన్న వారికి గర్భధారణ సమయంలో అధిక రక్తపోటు (ూ×ు), ప్రసవానంతర రక్తస్రావం (ూూు), హై రిస్క్ గర్భిణుల నిర్వహణ, ఐరన్ సుక్రోజ్ మరియు ఫెరిక్ కార్బోక్సీమాల్టోజ్ (ఖీజవీ) ప్రోటోకాళ్లు, న్యూనేటల్ రీససిటేషన్ మరియు అత్యవసర ప్రసూతి సంరక్షణ వంటి అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు. ఈ శిక్షణను డా. నాగేంద్ర (టెక్నికల్ లీడ్), శివ కిశోర్ (స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్), డా. స్టెఫీ గ్రేస్ (ట్రైనింగ్ లీడ్) మరియు విజయ్ కుమార్ (జిల్లా కోఆర్డినేటర్) నాయకత్వంలో నిర్వహించారు.

## ఘనంగా జరిగిన అనంత శ్రీ కళా పీఠం కవితోత్సవం



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 04 :ప్రముఖ కవి జంధ్యాల పాపయ శాస్త్రి 113వ జయంతిన సందర్భంగా పట్టణములోని జిల్లా గ్రంథాలయము నందు మంగళవారం శ్రీ కళా పీఠం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరిగింది. ఈ కవి సమ్మేళనానికి కళాపీఠం అధ్యక్షురాలు జి ఉమాదేవి గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె జంధ్యాల పాపాయ్య శాస్త్రి జీవిత విశేషాలను గురించి వివరించారు అంతేకాక సాహిత్యం భావితరాలకు అందుబాటు అందాలంటూ విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నత శిఖరాల వైపు మళ్ళించి సమాజానికి ఉపయుక్తంగా సేవలు అందించి రాబోవు రోజులలో వాటిని ఇతరులకు అందించి మార్గదర్శకులు కావాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులైన గౌరవ నీయులు రవికాంత్ రమణా మాట్లాడుతూ కవులు పండితులు సమాజ హితం కోసం ఎంతో అవసరమని వారి ఆశయ సాధనకు నేటి యువకులు, విద్యార్థిని విద్యార్థులు జంధ్యాల పాపాయ్య శాస్త్రిలాగా మంచి మంచి కవితలను తీసుకువచ్చి సమాజానికి వినిపించాలి అని అంతేకాక సమాజ సేవ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల కమిటీ సభ్యులు ఓలేటి రత్నమయ్య నరసింహులు లలిత కళాపరిషత్ మాజీ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య డిప్యూటీ లైబ్రేరియన్ ఖమ్మన్న పాల్గొని ప్రసంగించారు ఆ తరువాత ఉదయశ్రీ కరుణశ్రీ విజయశ్రీ గార్ల పుష్పబిలాషము గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అనేకమంది కవులు తమ కవితలను చదివి వినిపించారు అనంతరం కవులకు శ్రీ కళా పీఠం ఆధ్వర్యంలో సాలువ జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు వీరిలో సూర్యనారాయణ రెడ్డి గుడిపాటి సూర్యం, టిడి జయరాంరెడ్డి,జై షరీఫ్, సుధాకర్, జై జై రామ్,మధుర శ్రీ, ఏ రామలింగయ్య,ముద్ద రంగయ్య సుబ్రహ్మణ్యం గుప్తా, నార్పల నాగవేణి భవాని,డి కృష్ణమూర్తి, కళాపీఠం డైరెక్టర్లు శంకర రెడ్డి, కేఎస్ఆర్ ప్రసాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

టీడీ. జయరామి రెడ్డి( రచయిత )
సీనియర్ జర్నలిస్ట్
శ్రీ సత్యసాయి జిల్లా.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలోబ్రాహ్మణ మహిళకు అంతిమ సంస్కారాలు





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 04 :

అనంతపురం జిల్లా గార్లదిన్నె క చెందినా బ్రాహ్మణా మహిళా లలితమ్మ (66సం.) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఉదయంగార్లదిన్నెలోమరణించింది. వివరాల్లోకి వెళ్ళితే అనంతపురం జిల్లా గార్లదిన్నె గార్లదిన్నెకు చెందిన శ్రీమతి లలితమ్మ గత 50 సంవత్సరాలుగా పెళ్లి అయినప్పటికీ అభిప్రాయ భేదాలతో భర్తగా దూరంగా ఉంటుంది. ఆమెకు పిల్లలు ఎవరూ లేరు ఒంటరిగా గార్లదిన్నెలో జీవితం కొనసాగిస్తుంది. ఆమె అంతిమ సంస్కారాలకు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో స్థానికులు సమాచారం అందించగా సాయి ట్రస్ట్ ముందకు వచ్చి స్థానిక 6 వ రోడ్డు లోని హిందూ దహన వాటికలో లో అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహించుటకు హిందూ దహన వాటిక అధ్యక్షులు , ప్రముఖ న్యాయవాది రామసుబ్రమణ్యం పూర్తి ఉచితంగా చేసుకొనుటకు సహకరించారు .అదేవిధంగా గార్లదిన్నె నుండి అనంతపురం కు తీసుకోవచ్చుటకు శ్రీమతి పంచాంగం శ్రావణి ఆర్థిక సాయం అందించారని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ తెలిపారు ఇప్పటివరకు 1897 మందికి గౌరవ ప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించామని విజయ సాయి కుమార్ తెలిపారు

## గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లు పరిశీలించిన అనంత

-- రాయలసీమ లిఫ్ట్‌తో కరువు జిల్లాలకు ప్రయోజనకరం
-- రేవంత్‌రెడ్డితో రహస్య ఒప్పందం చేసుకున్న చంద్రబాబు
-- హంద్రీనీవాను 11 వేల క్యూసెక్కులకు పెంచాలి
-- సీమకు ద్రోహం చేసి చరిత్రహీనులుగా మిగిలిపోవద్దు





నంద్యాల, కదిలించే వార్త, ఆగస్టు 4 :రాయలసీమ సాగు నీటి ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా నంద్యాల జిల్లాలోని గోరుకల్లు రిజర్వాయర్, అవుకు టన్నెల్, రిజర్వాయర్‌ను నంద్యాల జిల్లా వైసీపీ నేతలతో కలిసి పరిశీలించిన వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ : రాయలసీమ అంటేనే కరువు ప్రాంతం. 1996లో చంద్రబాబు గాలేరు--నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులకు శంకుస్థాపన మాత్రమే చేశారు. పనులను ముందుకు తీసుకెళ్లలేదు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో హంద్రీనీవా, గాలేరు--నగరి, వెలిగొండ పూర్తి చేసి ఉంటే బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ మేరకు మనకు నికర జలాలు అందేవి. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాకే సాగునీటి ప్రాజెక్టులు పరుగుపెట్టాయి. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 44 వేల క్యూసెక్కులకు పెంచిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిది. వైఎస్ చలవతోనే హంద్రీనీవా పనులు శరవేగంగా సాగాయి. వైఎస్ఆర్ కృషితోనే 2012 నుంచి కృష్ణా జలాలు హంద్రీనీవా ద్వారా వస్తున్నాయి. హంద్రీనీవా తొలి దశ పనులతో పాటు రెండో దశలో 75 నుంచి 80 శాతం పనులు వైఎస్ హయాంలోనే పూర్తయ్యాయి. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక ప్రాజెక్టులను పట్టించుకోలేదు. హంద్రీనీవా, గాలేరు--నగరి, తెలుగు గంగ డిస్ట్రిబ్యూటరీలను పట్టించుకోలేదు. ఆయకట్టుకు నీరందించలేదు. ఈ రోజు హంద్రీనీవా కోసం వంద రోజుల్లో రూ.3800 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. తొలి దశ పనులను 3850 క్యూసెక్కులకు పెంచామని చెబుతున్నా వాస్తవానికి 2700 క్యూసెక్కులు కూడా రాలేదు. రెండో దశలో లైనింగ్ పేరుతో దోపిడీ చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల గ్రేటర్ రాయలసీమ జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుంది. కానీ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చేసుకున్న రహస్య ఒప్పందం కారణంగా సీమ ప్రయోజనాలను చంద్రబాబు తాకట్టుపెట్టారు. శ్రీశైలం ప్రాజెక్ట్‌లో 780 అడుగల నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టులకు నీళ్లను మళ్లిస్తోంది. అయినా చంద్రబాబుకు పట్టడం లేదు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి అయితే మనం కూడా తక్కువ సమయంలో ఎక్కువ నీళ్లను తీసుకెళ్లవచ్చు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఎన్జీటీ అనుమతి లేదని చంద్రబాబు సాకులు చెబుతున్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి ఆయనకు లేదు. రాయలసీమలో పుట్టిన చంద్రబాబు రాజకీయంగా ఎంతో ఎదిగారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. కానీ ఆయన ఎప్పుడు సీఎంగా ఉన్నా సీమకు ద్రోహమే చేస్తున్నారు. తక్షణం రాయలసీమ లిఫ్ట్ పనులు పూర్తి చేయడంతో పాటు హంద్రీనీవాను 11 వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచాలి. రాయలసీమలోని ప్రజాప్రతినిధులు కూడా తమ గళం విప్పి చంద్రబాబుపై ఒత్తిడి తీసుకురావాలి. లేనిపక్షంలో మీరంతా చరిత్రహీనులుగా నిలిచిపోతారు.

## నగరపాలక సంస్థ రెవెన్యూ సెక్షన్ సమీక్ష సమావేశం -కమీషనర్

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 04 :

అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ శ్రీ యం. జస్వంత రావు,ఇజ వీ. అంజయ్య తో కలసి ఈరోజు అనగా 04-08-2026 మంగళవారం ఉదయం 10:30 గంటలకు కమీషనర్ చెంబర్ నందు రెవెన్యూ సెక్షన్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది

.రెవెన్యూ వసూళ్లను మరింత పటిష్టపరచడం, పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ఈ సమావేశ ప్రధాన లక్ష్యం.

ఈ సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ

1. షాప్ రూమ్ అద్దెలు బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలి. డిఫాల్టర్లపై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలి.
2. కోర్టు కేసులు రెవెన్యూ సెక్షన్‌కు సంబంధించిన పెండింగ్ కోర్టు కేసుల స్టేటస్ ను ఎప్పటికప్పుడు సమీక్షించి త్వరగా పరిష్కరించాలి.
3. ఆస్తి పన్ను 2025-26 సంవత్సరానికి వసూళ్ల పురోగతిపై చర్చించారు. బకాయిదారుల జాబితాను సిద్ధం చేసి రికవరీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
4. నీటి పన్ను ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సంస్థల బకాయి వసూళ్లు, కలెక్షన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.
5. ఖాళీ స్థలాల పన్ను గుర్తించిన ఖాళీ స్థలాల వివరాలను తయారు చేసి, డిమాండ్ నోటీసులు జారీ చేసి వసూళ్లు చేయాలని ROలకు, RIలకు ఆదేశించారు.




రెవెన్యూ లక్ష్యాల సాధనలో ఎవరూ నిర్లక్ష్యం వహించరాదని, వసూళ్లలో వెనుకబడిన వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ హెచ్చరించారు.ప్రజా ఫిర్యాదుల ూ+=ూ, పురమిత్ర లో వచ్చే సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఆన్లైన్లో ఉన్నవాడిని రెండు రోజుల్లో క్లియర్ చేయాలని సంబంధించిన అధికారులకు ఆదేశించారు. ప్రజలను ఆఫీస్ చుట్టూ తిప్పుకోకూడదని కమీషనర్ హెచ్చరించారు. నగరపాలక సంస్థ ఆదాయం పెంపునకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్లు సుజాత, లక్ష్మీదేవి, సూపరిం టెండెంట్ జ.సంధ్యా, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కుల్లాయప్ప, రఘునాథ రెడ్డి, చంద్రశేఖర్, ఇూూ భాస్కర్, రెవెన్యూ సెక్షన్ క్లర్కులు బండారు సునీల్, వెంకటేష్, ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## విన్నవించిన 24 గంటల్లోనే సీఎంఆర్ఎఫ్ మంజూరు
## -- ఇద్దరు బాధితులకు అండగా మంత్రి సత్యకుమార్ యాదవ్

-బ్లడ్ క్యాన్సర్ బాధితుడికి రూ.5 లక్షలు... వెన్నెముక సమస్యతో బాధపడుతున్న మహిళకు రూ.1.24 లక్షల ఎల్‌ఓసి మంజూరు

-స్పందనలో వేగం... సేవలో మానవత్వం -- మంత్రి సత్యకుమార్ ప్రత్యేక చొరవతో రెండు కుటుంబాలకు భారీ ఊరట

-డబ్బుల్లేవని చికిత్స ఆగకూడదు... తమని నమ్ముకున్న ప్రజల వైద్యానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది


CHIEF MINISTER'S OFFICE
ANDHRA PRADESH
LOC No.246135 ; Dated: 04-08-2026

To
The Director,
Kims Saveera
1-1348,Srinagar
Colony,Anatapuram-515004,
ANANTHAPUR.

Sir,

Sub:- CMRF - Sanction of LOC under CMRF to Kims Saveera towards treatment of the individual-Reg.

Ref:- Letter from Sri Satya Kumar Yadav, Hon'ble Minister, along with its enclosures.

I am to request you to extend necessary treatment to Sri/Smt Shek Chaand Basha, Sbicolony(U), Dharmavaram, Ananthapur from Chief Minister's Relief Fund for which Government assured an amount upto Rs. 5,00,000 (Five Lakh Rupees Only)

Necessary action shall be taken for providing treatment to the individual and submit the original bills after completion of the treatment to this office within ninety(90) days after discharge of the patient along with this original letter for reimbursement. After receipt of the original bills, the same will be scrutinized and amount will be released.

Note :- This letter of credit is valid for 30 days from the date of issue.

XXXXXXXX4119

Yours faithfully,
Assistant Secretary, CMRF
ASSISTANT SECRETARY (CMRF)
Chief Minister's Office
Government of Andhra Pradesh
A.P. Secretariat, Velagapudi
Amaravati.

Copy to:
Sri Shek Chaand Basha, Mobile: 9052192313.
Sri Satya Kumar Yadav, Hon'ble Minister.

ధర్మవరం, కదిలించే వార్త, ఆగస్టు 04:-- ధర్మవరం నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన ప్రత్యేక శైలిని చాటుకుంటున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని ఇద్దరు బాధితులకు కేవలం 24 గంటల వ్యవధిలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ (ూూజ) మంజూరు చేయించి వారి కుటుంబాలకు పెద్ద ఊరట కల్పించారు. ధర్మవరం పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీకి చెందిన షేక్ చాంద్ బాషా బ్లడ్ క్యాన్సర్‌తో తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. మరోవైపు ముదిగుబ్బ మండలం సంకేపల్లి గ్రామానికి చెందిన జి. చంద్రకాంతమ్మ వెన్నెముక సంబంధిత తీవ్రమైన సమస్యతో బాధపడుతూ శస్త్రచికిత్స, వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఇద్దరి కుటుంబ సభ్యులు మంత్రి సత్యకుమార్ యాదవ్ గారిని కలిసి తమ పరిస్థితిని వివరించి సహాయం కోరారు. కుటుంబాల ఆర్థిక పరిస్థితిని, వైద్య అత్యవసరతను పూర్తిగా అర్థం చేసుకున్న మంత్రి గారు వెంటనే స్పందించారు. డబ్బుల్లేవని ఎవరి చికిత్సా ఆగకూడదు... తమని నమ్ముకున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అనే సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ అధికారులతో వెంటనే సమన్వయం చేసి, అవసరమైన పత్రాలను అత్యవసర ప్రాతిపదికన పరిశీలింపజేశారు. ఫలితంగా, విన్నవించిన కేవలం 24 గంటల వ్యవధిలోనే షేక్ చాంద్ బాషా చికిత్స కోసం రూ.5,00,000 విలువైన ఎల్‌ఓసి మంజూరై అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆసుపత్రిలో చికిత్స అందేలా మార్గం సుగమమైంది. అలాగే జి. చంద్రకాంతమ్మ చికిత్స కోసం రూ.1,24,138 విలువైన ఎల్‌ఓసి మంజూరై తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (ూు×మీ)లో అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు పూర్తయ్యాయి. సాధారణంగా సమయం పట్టే సీఎంఆర్ఎఫ్ ప్రక్రియను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేకంగా పర్యవేక్షించి అత్యంత వేగంగా పూర్తి చేయించడం ద్వారా రెండు కుటుంబాలకు భారీ ఊరట లభించింది. మంత్రి స్పందన, పరిపాలనా చొరవతో అత్యవసర సమయంలో వైద్య సహాయం అందడం పట్ల బాధిత కుటుంబాలు హర్షం వ్యక్తం చేశాయి. ధర్మవరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ అవసరమైన సమయంలో వెంటనే స్పందించడం ద్వారా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటున్నారు. ప్రజా సేవ అంటే కేవలం అభివృద్ధి పనులు మాత్రమే కాదు... ఆపదలో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పించడం కూడా అనే విషయాన్ని ఆయన మరోసారి నిరూపించారు.

## గిరిజన విద్యార్థుల సమగ్ర వికాసానికి బిగ్ స్టెప్ గిరిజన సంక్షేమ శాఖ, 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' మధ్య చారిత్రాత్మక అవగాహన ఒప్పందం (MoU)

-జిల్లా కలెక్టర్ సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు

- 1,150 మంది గిరిజన విద్యార్థులు, 100 మంది గురుకుల ఉపాధ్యాయులకు ఏడాది పాటు ప్రత్యేక శిక్షణ

-ఏకాగ్రత, శారీరక-మానసిక ఆరోగ్యం, లీడర్‌షిప్ స్కిల్స్ పెంచడమే ధ్యేయం

-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,ఆగస్టు,4:

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారిలో ఏకాగ్రత, మానసిక ఉల్లాసం, మరియు భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు కావలసిన నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ రోజు గౌరవ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ, ప్రముఖ ఆధ్యాత్మిక, స్వచ్ఛంద సంస్థ 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' (బెంగళూరు) మధ్య ఒక సంవత్సరం కాలపరిమితితో కూడిన అవగాహన ఒప్పందం (Memorandum of Understanding - MoU) కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖకు చెందిన 1,150 మంది విద్యార్థిని విద్యార్థులకు, అలాగే సుమారు 100 మంది గురుకుల ఉపాధ్యాయులకు ఏడాది పొడవునా యోగా, ధ్యానం, ప్రాణాయామం మరియు ఇన్స్టిట్యూషనల్ శిక్షణా కార్యక్రమాలు అందిస్తారు. గిరిజన విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరచడంతో పాటు, మానసిక ఒత్తిడిని జయించడం, చదువుపై ఏకాగ్రత పెంచుకోవడం, వ్యక్తిత్వ వికాసం మరియు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' నిపుణులు అందిస్తారు. ఉపాధ్యాయులు మరింత సమర్థవంతంగా బోధన అందించడానికి, విద్యార్థుల మానసిక ధోరణిని అర్థం చేసుకుని వారిని ప్రోత్సహించడానికి ప్రత్యేక టీచర్ ట్రైనింగ్ సెషన్స్ నిర్వహించనున్నారు. ఈ ఒప్పంద కార్యక్రమం జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అధికారికంగా జరిగింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ తరఫున ప్రతినిధులు కుమార్ నాయక్, కుమార్ నాయుడు, మరియు ప్రవీణ్ కుమార్ పాల్గొని, ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ ... "గిరిజన విద్యార్థులు ప్రతిభలో ఎవరికీ తీసిపోరని, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి యోగా మరియు సంస్థాగత శిక్షణ ద్వారా వారు చదువులోనూ, జీవితంలోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్ , బి సి సంక్షేమ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి,ఎస్ సి సంక్షేమ అధికారి శ్రీరాములు నాయక్ గురుకుల పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.



# ఎం. అగ్రహారం గ్రామంలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ

-రైతుల భూ హక్కులకు ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తోంది -- హరీష్ బాబు

-రైతు భూ హక్కులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం -- హరీష్ బాబు

-రైతు సంక్షేమం--గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం -- హరీష్ బాబు

-మాటలతో కాదు... అభివృద్ధి పనులతో ప్రజల విశ్వాసాన్ని నిలబెడుతున్నాం -- హరీష్ బాబు

-ప్రతి గ్రామంలో అభివృద్ధి... ప్రతి రైతు కుటుంబంలో ఆనందం మా ప్రభుత్వ లక్ష్యం -- హరీష్ బాబు

-తాడిమర్రి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి సత్యకుమార్ -- హరీష్ బాబు

-అభివృద్ధి, సంక్షేమం... ధర్మవరం నియోజకవర్గానికి రెండు కళ్లలా పనిచేస్తున్నాం -- హరీష్ బాబు





తాడిమర్రి మండలం, కదిలించే వార్త, ఆగస్టు 04:-- శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలం ఎం. అగ్రహారం గ్రామంలో మంగళవారం పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులతో కలిసి పాల్గొన్నారు. ఎం. అగ్రహారం రెవెన్యూ పరిధికి సంబంధించిన మొత్తం 1,630 పట్టాదార్ పాస్ పుస్తకాలలో తొలి విడతగా సుమారు 200 మంది రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తమ భూ హక్కులను అధికారికంగా గుర్తించి పాస్ పుస్తకాలు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందన్నారు. రైతుల భూములకు సంబంధించిన హక్కులను పరిరక్షించడం, భూ రికార్డులను పారదర్శకంగా నిర్వహించడం, ప్రతి అర్హ రైతుకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకం రైతుకు అత్యంత విలువైన పత్రం అని, భూమి యాజమాన్యానికి చట్టబద్ధమైన గుర్తింపుతో పాటు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పంట రుణాలు, ఇతర వ్యవసాయ అవసరాల కోసం ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మిగిలిన అర్హులైన రైతులకు కూడా త్వరితగతిన పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో ధర్మవరం నియోజకవర్గంలో రైతులకు సంబంధించిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ, రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేలా చర్యలు చేపడుతున్నామని హరీష్ బాబు పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని పేర్కొన్న హరీష్ బాబు, ముఖ్యంగా తాడిమర్రి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా అమలవుతున్నాయని వివరించారు.తాడిమర్రి మండలంలోని పుల్లఓబయ్యపల్లి--పిన్నదరి--పీఎన్ పల్లి మీదుగా తాడిమర్రి పుల్లంపల్లి వరకు 8.8 కిలోమీటర్ల బీటీ రహదారి పునర్నిర్మాణ పనులు రూ.3 కోట్లతో కొనసాగుతున్నాయని, అలాగే ధర్మవరం--తాడిపత్రి ప్రధాన రహదారి నుంచి నర్సింపల్లి మీదుగా నిడిగల్లు వరకు 6.1 కిలోమీటర్ల బీటీ రహదారి పనులు రూ.2 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా నిడిగల్లు నుంచి శివంపల్లి రీచ్-1, 2, 3, 4 వరకు 3 కిలోమీటర్ల బీటీ రహదారి నిర్మాణానికి రూ.1.75 కోట్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా తాడిమర్రి మండలంలోని 133 మంది లబ్ధిదారులకు దాదాపు రూ.1.62 కోట్ల ఆర్థిక సాయం అందించామని, అలాగే ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 988 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.10.14 కోట్ల సీఎంఆర్ఎఫ్ సాయం అందించడం జరిగిందని హరీష్ బాబు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తాడిమర్రి మండలంలోని పిన్నదరి, శివంపల్లి గ్రామాల్లో ఒక్కో గ్రామానికి రూ.2.60 లక్షల వ్యయంతో ఆర్వో వాటర్ ఏటీఎంలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.పశు సంవర్ధక రంగానికీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొంటూ, ధర్మవరం నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరుకున్న నాలుగు పశువైద్య ఆసుపత్రుల భవనాల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా వాటికి మంజూరు లభించిందని తెలిపారు.ఆరోగ్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలతో ముందుకు సాగుతోందని హరీష్ బాబు అన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవలు మరింత ప్రజలకు చేరువవుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఆరోగ్యశ్రీ కింద రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తే, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం కేవలం రెండు సంవత్సరాల్లోనే ఎన్టీఆర్ వైద్య సేవల కింద రూ.7 వేల కోట్లు ఖర్చు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని వివరించారు.రైతు సంక్షేమం, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, తాగునీటి సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, సంక్షేమ పథకాల అమలులో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.ఈ పంపిణీ కార్యక్రమంలో ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, ఎమ్మార్వో రెడ్డి లక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ భాస్కర్ రెడ్డి, వీఆర్వో రామాంజి, బిజెపి మండల అధ్యక్షులు దేవర రాము, వన్నూరు రెడ్డి, ఆర్వేటి ఆనంద్, లక్ష్మీనారాయణ, నాగార్జున, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, రెవెన్యూ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నేత కాకర్ల ఆదినారాయణ మృతి పై ఎమ్మెల్యే దగ్గుపాటి దిగ్భ్రాంతి

-అనారోగ్యంతో ఉన్న సమయంలో రూ.6.30 వచ్చేలా చూసిన ఎమ్మెల్యే

-ఇంతలోపే ఆదినారాయణ మృతి.. సంతాపం తెలిపిన ఎమ్మెల్యే





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 04 :

అనంతపురం అర్బన్ నియోజకవర్గ నారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కాకర్ల ఆదినారాయణ అనారోగ్యంతో మృతిపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదినారాయణ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా పలు ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారికి ఆర్థికంగా అండగా నిలబడే ప్రయత్నం చేశారు. విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గారి దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించాలని కోరారు. వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు రూ.6.30 లక్షలు మంజూరు చేశారు. ఆదినారాయణ నీ పరామర్శించి ఆ చెక్కును అందించాలని ఎమ్మెల్యే నిర్ణయించుకున్నారు ఇంతలోపే ఆదినారాయణ మరణించడంపై ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాగిరెడ్డిపల్లి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదినారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి... వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదినారాయణ తెలుగుదేశం పార్టీ కోసం అందించిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. ఆయన మరణం ఎప్పటికీ పార్టీకి లోటుగా ఉంటుందని అన్నారు. ఆదినారాయణ కుటుంబానికి పార్టీతో పాటు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భరోసానిచ్చారు.

# ప్రజలకు మరింత నాణ్యమైన బియ్యం పంపిణీ

- జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్






ఓడిసి, కదిలించే వార్త, ఆగస్టు 4:

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను అమలులోకి తెచ్చిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం ఓడిసి మండలం కొండకమర్ల గ్రామం నందు ఎఫ్ పి షాప్,ఎంఎల్ఎస్ పాయింట్ తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ .గతంలో పంపిణీ చేసే బియ్యంలో 15 శాతం వరకు నూకలు ఉండేవని, అయితే బియ్యం నాణ్యతను మరింత పెంచేందుకు ఈ నూకల శాతాన్ని 10 శాతానికి తగ్గించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.పారదర్శకత కోసం 'ঝ= కోడ్' విధానం బియ్యం రవాణా, పంపిణీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.పంపిణీ చేసే ప్రతి 50 కేజీల బియ్యం సంచికి ప్రత్యేకంగా QR కోడ్ కేటాయించడం జరిగింది.ప్రతి మీూ (స్టాక్) పాయింట్ వద్ద సంచులను దించే సమయంలో ఈ QR కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతనే స్వీకరిస్తారు.రేషన్ డీలర్లు కూడా తమ మొబైల్ యాప్ ద్వారా బియ్యం బస్తాలపై ఉన్న ঝ= కోడ్‌ను స్కాన్ చేసుకున్న తర్వాతనే లబ్ధిదారులకు పంపిణీ చేపట్టాల్సి ఉంటుంది.ఈ నూతన QR కోడ్ విధానం అమలులో ప్రారంభంలో కొన్ని సాంకేతిక (టెక్నికల్) సమస్యలు తలెత్తడం వల్ల పంపిణీలో కొంత ఆలస్యం జరుగుతున్నట్లు జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.ఈ విషయమై జేసీ గారు స్వయంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయి సిబ్బందికి మరియు పౌరసరఫరాల శాఖ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు."సాంకేతిక కారణాల వల్ల లబ్ధిదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ బియ్యం పంపిణీ ఆలస్యం కాకూడదు. తలెత్తుతున్న టెక్నికల్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, అర్హులైన ప్రజలందరికీ వేగవంతంగా బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలి."ఈ తనిఖీ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డిఎం రాజు నాయక్,సంబంధిత సివిల్ సప్లైస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక విఆర్ఓలు పాల్గొన్నారు.


# శ్రీ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు

- పాల్గొన్న ఆర్డీఓ సువర్ణ




పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 4: శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో శ్రీ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి అధికారులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.తెలుగు భాష, సాహిత్యం, విద్యా రంగం మరియు సామాజిక సేవలకు మండలి వెంకట కృష్ణారావు అందించిన సేవలు చిరస్మరణీయమని ఆర్డీఓ సువర్ణ కొనియాడారు. ఆయన ఆశయాలను భావి తరాలు ఆదర్శంగా తీసుకుని భాషా, సాంస్కృతిక విలువలను పరిరక్షించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సక్సేనా, జిల్లా పర్యాటక శాఖ అధికారి కే. ప్రతాప్ రెడ్డి,తెలుగు పండితులు ఐజాక్, చంద్రశేఖర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్కేయూలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ







అనంతపురం, ఎస్కేయూ, కదిలించే వార్త, ఆగస్టు 04 :ఎస్కేయూలోని ఇంజినీరింగ్ విభాగ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ. స్టాకింగ్, సైబర్ స్టాకింగ్, డిజిటల్ భద్రత, చట్టపరమైన హక్కులు, మహిళలు-బాలికల భద్రత, సైబర్ నేరాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ముందుగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాలను ప్రారంభించారు.

# ఎల్నినో నేపథ్యంలో త్రాగు నీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టి నిరంతర పర్యవేక్షణ ఉండాలి

- ప్రజా ఫిర్యాదులపై దృష్టి పెట్టి సకాలంలో పరిష్కరించండి

- : పుట్లూరు మండలంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సుడిగాలి పర్యటన



పుట్లూరు, కదిలించే వార్త, ఆగస్టు 04 :

– ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ సమస్యలపై వచ్చే ప్రజల ఫిర్యాదులపై దృష్టి పెట్టి సకాలంలో పరిష్కరించాలని, త్రాగు నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు.– మంగళవారం పుట్లూరు మండలంలో జిల్లా కలెక్టర్ పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆయా శాఖల మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పదేపదే కార్యాలయం చుట్టూ తిప్పించుకోకుండా పరిష్కార మార్గాలను చూడాలన్నారు. పుట్లూరు మండలం నుంచి జిల్లా కేంద్రంలో జరిగే పీజిఆర్ఎస్ కు వందల సంఖ్యలో సమస్యలు వస్తున్నాయని, మండల కేంద్రంలో సక్రమంగా పరిష్కారం చేస్తే అక్కడ వరకు రావాల్సిన అవసరం లేదని, పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండరాదని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా ఎల్నినో నేపథ్యంలో ఏ ఒక రైతు కూడా నష్టపోకూడదని, వారికి ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య లేకుండా బోర్లను నిరంతరం పర్యవేక్షించాలని, సోర్స్ నీటిమట్టం గమనిస్తుండాలని, ముందే ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మరియు ঝ్రాజచీఖీ ప్రకృతి వ్యవసాయం అధికారులతో సమన్వయం చేసుకోవాలని, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని, యాక్షన్ ప్లాన్ తయారు చేసి ప్రణాళికాబద్ధంగా పని చేయాలని ఆదేశించారు.– ఈ సమావేశంలో తహసీల్దార్ బాలమ్మ, ఎంపిడిఓ అలివేలమ్మ, ఎంఈవో శ్రీదేవి, వ్యవసాయ శాఖ అధికారిణి కాత్యాయని, వెటర్నరీ డాక్టర్ సువర్ణ, డిప్యూటీ ఎంపిడిఓ లు బాబా ఫక్రుద్దీన్, శివ ప్రసాద్, ఏపీ ఏం ఖలీం, ఏపీఓ తులసి ప్రసాద్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# హిందూపురం ప్రభుత్వ ITI కళాశాలలో ఈ నెల 6 వ తేదీన జాబ్ మేళా




హిందూపురం, కదిలించే వార్త, ఆగస్టు 04 :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ঝ্রাঝাজ) ఆధ్వర్యంలో హిందూపురం గౌరవ శాసనసభ్యులు శ్రీ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లాలోని హిందూపురం లోని ప్రభుత్వ ঝ× కళాశాల, లేపాక్షి రోడ్, శ్రీకాంటపురం, హిందూపూర్ నందు నిరుద్యోగ యువత కోసం 06-08-2026 తేదీన జాబ్ మేళా నిర్వహించబడు తుంది. ఈ జాబ్ మేళాలో మొత్తం 10 కంపెనీలు పాల్గొంటున్నాయి. 10th, Inter, Diploma, Degree, బీటెక్, PG అర్హత కలిగిన, 18--35 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అభ్యర్థులు హాజరు కావచ్చు. ఈ జాబ్ మేళాలో దీవతీస్త్రవతీ Paints, SLAP, wipro, Kia India, Hyundai Mobis, Ather Energies, Foxcon, అలాంటి 10 బహుళ్ జాతీయ కంపెనీలు పాల్గొన్నాయి అభ్యర్థులకు నెలకు ?15,000--?25,000 వరకు జీతం లభిస్తుంది. ఉద్యోగావకాశాలు పెనుకొండ , హిందూపురం, పాల సముద్రం, అనంతపురం, బెంగళూరు ప్రాంతాలలో ఉంటాయాని తెలియజేశారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు కింది లింక్ ద్వారా నమోదు చేసుకోగలరు.

https://naipunyam.ap.gov.in/dashboard/module-drilldown?cardTypeRresume&fromPageRhome-page&keyRresume

మరిన్ని వివరాలకు 9440748821, 8523831381 నెంబర్లను సంప్రదించగలరు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు, వారి విద్యార్హత పత్రాలతో హాజరు కాగలరని హిందూపురం ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ మురళీకృష్ణ గారు తెలియ జేశారు.

# బ్రాహ్మణపల్లి హౌసింగ్ కాలనీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 4:మంగళవారం ఉదయం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ బ్రాహ్మణపల్లి హౌసింగ్ కాలనీని ఆకస్మికంగా సందర్శించారు.కాలనీలోని గృహ నిర్మాణ పురోగతిని పర్యవేక్షించిన ఆయన, అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.లేఅవుట్ సమగ్ర వివరాలతో ఫార్మాట్ సిద్ధం చేయాలి.సందర్శనలో భాగంగా కలెక్టర్ గారు లేఅవుట్ వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఆన్‌లైన్ డేటా ఆధారంగా బేస్‌మెంట్ లెవెల్ నుండి ఇల్లు పూర్తయ్యే స్థాయి వరకు ఉన్న గృహాల పూర్తి సమాచారాన్ని, లబ్ధిదారుల వివరాలను ఒక ప్రత్యేక ఫార్మాట్‌లో రూపొందించి తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆగిపోయిన గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలివివిధ కారణాల వల్ల నిర్మాణం నిలిచిపోయిన ఇళ్లను గుర్తించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ అధికారి వెంకటనారాయణ , డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (DEE), తహసీల్దార్ సంహిత , మున్సిపల్ అధికారులు మరియు హౌసింగ్ విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710